సిల్వర్ సెట్‌కు ఏర్పాట్లు

కర్నూలు అర్బన్, మే 28(ఆంధ్రజ్యోతి): 2025-26 విద్యాసంవత్సరానికి 29న సిల్వర్ జూబ్లీ సెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 11:30 వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి 4 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి గంట ముందుగానే హాజరుకావాలన్నారు. కర్నూలులోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, ఎమ్మిగనూరులోని సెయింట్ జాయింట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షలు జరుగుతాయన్నారు.

పొగాకు తక్షణం కొనండి

● జాయింట్ కలెక్టర్ నవ్య


మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నవ్య

కర్నూలు అగ్రికల్చర్, మే 28(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రైతులు పండించిన పొగాకు మొత్తాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య బుధవారం పొగాకు కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో పొగాకు కంపెనీల ప్రతినిధులు, జిల్లా వ్యవసాయాధికారి తదితరులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ పొగాకు కొనేవారు లేక వర్షాలకు తడిసిపోతుంటే రైతులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారని, తక్షణమే రైతుల వద్ద నుంచి పొగాకును కొనాలని ఆదేశించారు. వర్షాలకు తడిస్తే పొగాకు క్వాలిటీ తగ్గుతుందని, రైతులు నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. సిరి పొగాకు కొనుగోలు కేం ద్రాన్ని ఎక్కువ పంట పండించిన ప్రాం తాల్లో ఏర్పాటు చేసి త్వరితగతిన కొనుగోలు చేయాలని జీపీఐ కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. నాటురకం పొగాకును కూడా పూర్తిగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని ఐటీసీ, జీపీఐ, వీఎస్‌టీ, అలియన్స్, టీటీపీ కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. ఈ సమావేశంలో జేడీ వరలక్ష్మి, ఏడీఏలు శాలురెడ్డి, ఏవోలు పాల్గొన్నారు.

ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ

కర్నూలు కలెక్టరేట్, మే 28 (ఆంధ్రజ్యోతి): ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారు ఓటరుగా నమో దు చేసుకోవాలని కలెక్టర్ రంజిత్ బాషా పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాం బరులో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బీఎల్‌వో ప్రభుత్వం తరుపున ఉంటారని, రాజకీయ పార్టీల తరుపున బీఎల్‌ఏ ద్వారా అర్హులైన వారితో దరఖాస్తు చేయించి ఓటరుగా నమోదును చేయించాలని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఎప్పుడైనా ఓటరు నమోదు చేయించుకోవచ్చని ప్రతినిధులకు తెలియజేశారు. బీఎల్‌వోల ద్వారా 15 రోజులకు ఒకసారి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమం కూడా చేపడతామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు మాలిక్‌బాషా, సాయిప్రదీప్, అరుణ్ కుమార్, మంజునాథ్, రామకృష్ణ పాల్గొన్నారు.

వాన చుక్క.. తప్పుతోంది లెక్క..!

కర్నూలు, మే 28 (ఆంధ్రజ్యోతి): **విపత్తులు ఎలా విరుచుకుపడుతాయో.. ఎంతటి నష్టాన్ని మిగుల్చుతాయో ఊహించడమే కష్టం. విపత్తు విరుచుకుపడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అందుకే వాతావరణ పరిస్థితులపై నిత్యం పరిశీలన ఉండాలి. ఎప్పుడు ఎక్కడ వర్షాలు పడుతాయి. ఏ ప్రాంతంలో పిడుగులు పడే అవకాశం ఉంది.. తదితర సమాచారం వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తుంది. వర్షపాతం నమోదు, వాతావరణం పరిస్థితులను అంచనా వేసేందుకు ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు 101, ఆటోమెటిక్ రెయిన్‌గేజ్ స్టేషన్లు 58 ఏర్పాటు చేశారు. వివిధ సమస్యలు వల్ల 41 ఏడబ్ల్యూఎస్, 20 ఏఆర్‌జీఎస్‌లు పని చేయడం లేదు. అస్తవ్యస్తమైన నిర్వహణే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఇప్పటికీ తహసీల్దారు కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన పాతపద్ధతి ద్వారానే వర్షపాతాన్ని లెక్కిస్తున్నారు. దీంతో వర్షపాతం నమోదు కచ్చితత్వంపై నీలినీడలు అలుముకున్నాయి. కీలకమైన వర్షపాతం నమోదులో నిర్లక్ష్యం, నిర్వహణ లోపం రైతులకు శాపంగా మారుతోంది.**


దేవనకొండలో ఏడబ్ల్యూఎస్ కేంద్రం దుస్థితి

- జిల్లాలో ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు 101, రెయిన్‌గేజ్ స్టేషన్లు 58
- నిర్వహణ అస్తవ్యస్తం
- నిరుపయోగంగా 61 ఏడబ్ల్యూఎస్, ఏఆర్‌జీఎస్‌లు
- తహసీల్దారు కార్యాలయాల్లో పాత పద్ధతుల్లోనే నమోదు
- లెక్క పక్కాగా లేకపోతే రైతులకు నష్టమే


ఆదోని టీబీపీ ఎల్లెల్సీ కార్యాలయం ఆవరణలో ఐఎండీ ఏర్పాటు చేసిన ఆటోమెటిక్ వర్షపాతం నమోదు కేంద్రం


కోసిగిలో నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకున్న ఏడబ్ల్యూఎస్

జిల్లాలో భారత వాతావరణ శాఖ (ఏఎండీ), రెవెన్యూ, జలవనరుల శాఖ వర్షపాతం, వాతావరణంలో వస్తున్న మార్పులపై అంచనాలు వేస్తూ ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు చేరవేస్తాయి. ప్రకృతి వైపరిత్యాల వల్ల అన్నదాతలు నష్టపోతే వాతావరణ ఆధారిత పంట బీమా అందాలంటే వర్షపాతం నమోదు అత్యంత కీలకం. అంతేకాదు ఎప్పటికప్పుడు వర్షపాతం నమోదు ద్వారా వేసి ఆయా ప్రాజెక్టులకు చేరే వరదను అంచనా వేసి, ప్రాజెక్టుల రక్షణ కోసం తక్షణ చర్యలు తీసుకుంటారు. వాన చుక్క లెక్క తప్పితే రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిందే. అలాగే జలాశయాలు ప్రమాదంలో పడతాయి. ఇప్పటికీ రెవెన్యూ యంత్రాంగం 1871 నాటి పద్ధతిలో వర్షపాతం నమోదు చేస్తున్నారు. అయితే రాష్ట్ర విభజన తర్వాత టీడీపీ ప్రభుత్వం కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా ఆయా మండలాల్లోని వివిధ గ్రామాల్లో 101 ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు (ఏడబ్ల్యూఎస్), 58 ఆటోమేటిక్ రెయిన్‌గేజ్ స్టేషన్లు (ఏఆర్‌జీఎస్) నెలకొల్పారు. సౌరశక్తి ఆధారంగా పని చేసేలా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రణాళిక అభివృద్ధి సంఘం కార్యాలయంతో అనుసంధానం చేయడంతో ఎంత వర్షం కురిసింది, వాతావరణంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకున్నాయి.. వంటి వివరాలు ఎప్పటికప్పుడు నేరుగా సదరు వెబ్‌సైట్‌లో నమోదవుతుంది. వీటితో పాటు రెవెన్యూ శాఖ ఏఆర్‌జీఎస్‌లు ద్వారా వర్షపాతం రికార్డులు చేస్తున్నారు. వీటితో పాటుగా ఇప్పటికీ మండల కేంద్రాల్లోని తహసీల్దారు కార్యాలయాల్లో అతిపురాతన పద్ధతి గాజుసీసా, గరాటులో పడిన వర్షపు చుక్కలను లెక్కిస్తున్నారు. ఎంతోకీలకమైన ఏడబ్ల్యూఎస్, ఏఆర్‌జీఎస్ నిర్వహణలో గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం, నిధులు ఇవ్వకపోవడంతో పలు స్టేషన్లు నిరుపయోగంగా మారాయి. పలు మండలాల్లో పరికరాలను దొంగలు ఎత్తుకెళ్లారని తెలుస్తోంది.

● నిరుపయోగంగా ఏడబ్ల్యూఎస్ స్టేషన్లు

నైరుతి రుతు పవనాలు ముందుగానే రావడం, జిల్లా అంతటా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో కూటమి ప్రభుత్వం ఏడబ్ల్యూఎస్, ఏఆర్‌జీఎస్‌లు ఎలా మేరకు పని చేస్తున్నాయో..? తెలుసుకోవడానికి క్షేత్రస్థాయిలో విచారణ చేపడితే విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం, నిర్వహణకు నిధులు ఇవ్వకపోవడంతో పలు స్టేషన్లు నిరుపయోగంగా మారాయి. 101 ఏడబ్ల్యూఎస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే వివిధ కారణాలతో 41 నిరుపయోగంగా మారాయి. 58 ఏఆర్‌జీఎస్‌లకు ఉంటే 20 స్టేషన్లు మరమ్మతులు, నిర్వహణ లోపం వల్ల అలంకారప్రాయంగా మారాయి. ఇలాగైతే వర్షపాతం, వాతావరణంలో వస్తున్న మార్పులు ఎలా అంచనా వేస్తారు.? సమాధానంలేని ప్రశ్న ఇది. కూటమి ప్రభుత్వం తక్షణమే మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

● ఓర్వకల్లు మండలం శకునాల, ఓర్వకల్లు, కాల్వబుగ్గలో ఏర్పాటు చేసిన ఏడబ్ల్యూఎస్‌లు సాంకేతిక సమస్యలు కారణంగా వర్షపాతం నమోదు చేయడం లేదు. మంత్రాలయం మండలం వగరూరులోని ఏడబ్ల్యూఎస్ విండ్ వేవ్ సక్రమంగా పని చేయడం లేదు.

● కౌతాళం మండలం నదిచాగి, హల్వి, కౌతాళంలో ఏడబ్ల్యూఎస్‌లు డేటా లాగర్ పని చేయక, బేరోమీటర్ కనిపించకపోవడం, విండ్ వేవ్ విరిగిపోవడంతో

మిగతా 4లో...

వెలుగు చూస్తున్న లోపాలు ఇవి

● సి.బెళగల్ మండలంలో గుండ్రేవుల, కొత్తకోట, సి.బెళగల్‌లో ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు (ఏడబ్ల్యూఎస్) ఏర్పాటు చేశారు. టిప్పింగ్ బకెట్‌లో దుమ్ము చేరడంతో ఏ ఒక్కటీ పని చేయకపోవడంతో వర్షపాతం నమోదు చేయడం కావడం లేదు. గూడూరులోని ఏడబ్ల్యూఎస్ పరిస్థితి ఇలాగే ఉంది.

● కర్నూలు రూరల్ మండలం దిన్నెదేవరపాడు (10028-కార్బైడ్ ఫ్యాక్టరీ), 11967-ఎన్‌హెచ్-44 హంద్రీ బిడ్జి వద్ద, పూడూరు, జి.పుల్లారెడ్డి డెంటల్ కాలేజీ వద్ద ఏర్పాటు చేసిన ఏడబ్ల్యూఎస్‌లు అనిమోమీటర్ సెన్సార్ అందుబాటులో లేకపోవడం, టిప్పింగ్ బకెట్ రెయిన్‌గేజ్ పరికరం అందుబాటులో లేకపోవడంతో పని చేయడం లేదు.

నదులు అనుసంధానంతో సీమ సస్యశ్యామలం

● మహానాడులో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి



కర్నూలు, మే 28 (ఆంధ్రజ్యోతి): నదులు అనుసంధానం ద్వారా సీమ సస్యశ్యామలం చేయాలని గోదావరి-బానకచర్ల ప్రాజెక్టుకు చంద్రబాబు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం మహానాడు వేదికగా సాగునీటి ప్రాజెక్టులు-సమగ్ర ప్రణాళిక అంశం తీర్మానం బాధ్యతను అధినేత చంద్రబాబు, యువనేత నారా లోకేశ్ తనకు అప్పగించడం అదృష్టంగా భావిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు జలయజ్ఞం పేరిట ధనయజ్ఞం చేసి దోపిడీ చేస్తే.. సీఎం చంద్రబాబు ఆ ప్రాజెక్టులు పూర్తి చేసి రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు సాగు, తాగునీరు ఇచ్చారని కొనియాడారు. తెలుగుగంగ ద్వారా కృష్ణాజలాలు కరువు సీమ దారి పట్టించడమే కాక గాలేరు-నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులకు ఎన్టీఆర్ బీజం వేస్తే.. ఆ ప్రాజెక్టులు చంద్రబాబు పూర్తి చేశారన్నారు. కర్నూలు పశ్చిమ ప్రాంతం కరువు నివారణ కోసం వేదావతి, ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవులు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని అన్నారు.

తెలుగు తమ్ముళ్ల జోష్

● కడప మహానాడులో ఉమ్మడి జిల్లా శ్రేణులు

5లో

ఎన్టీఆర్ అందరికీ స్ఫూర్తిదాయకం

● సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన మహనీయుడు
● కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు కలెక్టరేట్, మే 28 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని కలెక్టర్ పి. రంజిత్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ఉన్న దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో రామారావు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విప్లవాత్మక నిర్ణయాలతో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రాజకీయ ప్రవేశం చేసిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. అనేక సంస్కరణలతో సంక్షేమ పాలన అందించారన్నారు. రూ.2లకే కిలో బియ్యం ఇస్తూ దేశంలోనే విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆయన చేసిన సినిమాలు, నటించిన పాత్రల ద్వారా జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పించాయన్నారు.

జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య మాట్లాడుతూ నందమూరి తారక రామారావు జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందన్నారు. రామారావు సామాన్య కుటుంబంలో జన్మించి అంచెలు అంచెలుగా ఎదిగారని అన్నారు. తెలుగు ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వెంకటనారాయణమ్మ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, సెట్కూరు సీఈవో డా. వేణుగోపాల్, జిల్లా టూరిజం అధికారి విజయ, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, అధికారులు

కర్షకుడికి కమ్మటి కబురు

- 2025-26 ఖరీఫ్ మద్దతు ధరల పెంపు
- ముఖ్యమైన 14 పంటలకు మద్దతు ధర నిర్ణయం
- కేంద్ర మంత్రివర్గం ఆమోదం



నంద్యాల/ కర్నూలు, మే 28 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన 14 ముఖ్యమైన పంటలకు మద్దతు ధర ఖరారు చేశారు. 2024-25 ఖరీఫ్ మద్దతు ధరలపై ఈ పెరుగుదల ఉంటుంది. కీలకమైన వరి ధాన్యం మద్దతు ధర రూ.69 పెంచితే.. జిల్లాలో అత్యధికంగా సాగు చేస్తున్న పత్తి క్వింటాపై రూ.589 పెంచారు. రైతులకు ఇది ఎంతో ఊరట ఇస్తుంది. బుధవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షత జరిగిన కేంద్ర మంత్రివర్గంలో కనీస మద్దతు ధర పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఖరీఫ్ మార్కెంటింగ్ సీజన్‌కు ఈ ధరలు వర్తిస్తాయి. మద్దతు ధర కంటే బహిరంగ మార్కెట్‌లో ఎక్కువ పలితే వ్యాపారులకు రైతులు అమ్ముకోవచ్చు. అంతకంటే తక్కువ ఉంటే ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ.2.7 లక్షల కోట్లు కేటాయించింది. అఖిల భారత సగటు ఉత్పత్తి వ్యయం కంటే కనీసం 1.5 రెట్లు కనీస మద్దతు ధర ఉండేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం 2018-19 కేంద్ర బడ్జెట్‌లో ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రకటించింది. అప్పటి నుంచి ఏటేటా ఖరీఫ్ సీజన్‌కు ముందే కనీస మద్దతు ధరలను కేంద్రం ప్రకటిస్తుంది. ఈ ధరలకు అనుగుణంగా లాభసాటిగా ఉండే పంటలు సాగు చేసి ఆదాయం ఆర్జించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఆయా పంటలు ఉత్పత్తి వ్యయంలో 50 శాతానికి పైగా ఆదాయం ఉండేలా ఎంఎస్‌పీ నిర్ణయించారని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. పెరిగిన ధరలు ప్రకారం క్వింటా వరి సాధారణం రూ.2,369, గ్రేడ్-ఏ రూ.2,389కు చేరింది. పత్తి మధ్యస్థ రకం రూ.7,710కు చేరితే.. పిందె పొడువు పత్తి రూ.8.110కు చేరింది. వేరుశనగ రూ.7,263కు చేరింది.

● 2024-25లో క్వింటాపై కనీస మద్దతు ధర, పెంచి ధర, 2025-26 ఖరీఫ్ మద్దతు ధర వివరాలు (రూ.లల్లో):

పంటలు	2024-25 ఎంఎస్‌పీ	పెంచిన మొత్తం	2025-26 ఎంఎస్‌పీ
వరి కామన్	2,300	69	2,369
వరి గ్రేడ్-ఏ	2,320	69	2,389
జొన్న హైబ్రీడ్	3,371	328	3,699
జొన్న మల్దండి	3,421	328	3,749
మొక్క జొన్న	2,225	175	2,400
సజ్జ	2,625	150	2,775
రాగులు	4,290	596	4,886
కందులు	7,550	450	8,000
పెసలు	8,682	86	8,768
మినుము	7,400	400	7,800
వేరుశనగ	6,783	480	7,263
సోయబీన్	4,892	436	5,328
మధ్యస్థం పత్తి	7,121	589	7,710
పందె పొడువు పత్తి	7,512	589	8,110

బాలల కోసం ప్రత్యేక చట్టాలు

● జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి


ప్రసంగిస్తున్న బి.లీలా వెంకట శేషాద్రి

కర్నూలు లీగల్, మే 28 (ఆంధ్రజ్యోతి): బాలల రక్షణ కోసం రాజ్యాంగంలో ప్రత్యేక చట్టాలు ఉన్నాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న అనాథ బాలల పరిరక్షించడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించడానికి స్థానిక న్యాయ సేవాసదన్ భవన్‌లో బుధవారం శిక్షణా శిబిరం జరిగింది. ఈ శిబిరానికి హాజరైన లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఒక సాధికారిత కమిటీని ఏర్పాటు చేస్తారనీ, ఈ కమిటీలో పలువురు సంబంధిత అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు. ఈ కమిటీ వీధి బాలలను గుర్తించి ప్రభుత్వ పథకాలు వారికి లభించేలా చర్యలు తీసుకుంటారనీ తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శాంతికళ, డీఆర్వో వెంకటరమణ, డీసీపీవో శారద, న్యాయవాదులు లక్ష్మీనారాయణ, రాంపుల్లయ్య, పారా లీగల్ వలంటీర్ రాయపాటి శ్రీనివాస్, సుధారాణి, గోపి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.


వాయిస్ ఆఫ్ నారా లోకేశ్ పుస్తకావిష్కరణ


వాయిస్ ఆఫ్ నారా లోకేశ్ బుక్ చూస్తున్న అచ్చెన్నాయుడు


వేదికపై ఎమ్మెల్యే ఆర్.మాధవి, పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి


రక్తదానం చేసిన వారికి షీల్డు అందిస్తున్న దృశ్యం


మహానాడులో ప్రత్యేక ఆకర్షణ ఎన్టీఆర్ వేషధారి..





పసుపు జాతర

రాయలసీమ నడిబొడ్డున ఉన్న కడపగడపలో టీడీపీ నిర్వహిస్తున్న మహానాడు జనజాతరను తలపిస్తోంది. రెండోరోజు బుధవారం సైతం వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులతో సందడి నెలకొంది. వందల కిలోమీటర్ల నుంచి యువకులు సైకిళ్లపై వచ్చి టీడీపీపై తమ అభిమానం చాటుకున్నారు. యువతులు, మహిళలు పసుపుచీరలు, పచ్చ తలపాగాలతో సందడి చేశారు. దాదాపు లక్షమందికి భోజన ఏర్పాట్లు చేశారు. 'ఆహా ఏమి రుచి.. తినరా మైమరచి' అంటూ అందరూ భోజనాలను ఆస్వాదించారు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం'పాదయాత్ర అనుభవాలతో తీసుకొచ్చిన 'వాయిస్ ఆఫ్ నారా లోకేశ్' పుస్తకాన్ని నారా చంద్రబాబు ఆవిష్కరించడంతో కార్యకర్తలు కేరింతలు కొట్టారు. కడప నగరం వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, వాహనాలతో కిటకిటలాడింది. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.




మంత్రి సవిత ఆధ్వర్యంలో అనంతపురం నుంచి సైకిళ్లపై వచ్చిన కార్యకర్తలు






నోరూరించే వంటలు రెడీ...


మహానాడు ప్రాంగణం వద్ద వాహనాల రద్దీ


అనంతపురం నుంచి సైకిల్ ర్యాలీగా వచ్చిన వారితో మహిళలు


మేము విజిలేస్తే...


కార్యకర్తల ఉత్సాహం..


రక్తదానం చేస్తున్న కార్యకర్తలు


పోలీసు తనిఖీలు

రుధిర రాముడు


దేశెట్టి శ్రీనివాసులు రక్తంతో గీచిన ఎన్టీఆర్ చిత్రం

నందమూరి తారకరామారావు చిత్రాన్ని రక్తం(రుధిరం)తో చిత్రీకరించాడు దేశెట్టి శ్రీనివాసులు. బుధవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నందికొట్కూరుకు చెందిన చిత్రకారుడు శ్రీనివాసులు ఎన్టీఆర్ మీద ఉన్న అభిమానంతో తన రక్తంతో ఆయన చిత్రాన్ని గీచారు.

- నందికొట్కూరు, ఆంధ్రజ్యోతి

వాన చుక్క.. తప్పుతోంది లెక్క

3వ పేజీ తరువాయి


ఆదోని టీబీపీ ఎల్లెల్సీ కార్యాలయం ఆవరణలో ఐఎండీ ఏర్పాటు చేసిన ఆటోమెటిక్ వర్షపాత నమోదు కేంద్రం

దీంతో వాన లెక్క తప్పుతుంది. ఆదోని మండలంలోని గణేకల్లు, కల్లుబావిలో ఏర్పాటు చేసిన ఏడబ్ల్యూఎస్‌లు డేటా లాగర్ పని చేయడం లేదు. పెద్దకడుబూరులోని ఏడబ్ల్యూఎస్ పరిస్థితి కూడా ఇదే. హొళగుందలోని ఏడబ్ల్యూఎస్ టిప్పింగ్ బకెట్‌లో దుమ్ము చేరడంతో వర్షపాతం నమోదు కావడం లే దు.

● గోనెగండ్ల మండలం బి. అగ్రహారం విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఏడబ్ల్యూఎస్‌లో బేరోమీటర్, గ్లోబల్ రేడియేషన్ పరికరాలు అందుబాటులో లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. ఎమ్మిగనూరు మండలం బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం వెనుకాల ఉన్న ఏడబ్ల్యూఎస్‌లో కూడా గ్లోబల్ రేడియేషన్ పరికరం లేదు. మండలం కేంద్రం కోసిగిలో డేటా లాగర్ సక్రమంగా పని చేయడంలేదు.

● చిప్పగిరి మండలం చిప్పగిరి విద్యుత్ సబ్ స్టేషన్‌లోని ఏడబ్ల్యూఎస్‌ను ఆ శాఖ సిబ్బంది తొలగించారు. నగరడోణలో టిప్పింగ్ బకెట్‌లో దుమ్ము చేరి వర్షపాతం నమోదు చేయడం లేదు. ఆలూరు మండలం కమ్మరచేడులో టిప్పింగ్ బకెట్‌లో దుమ్ముపడి వర్షపాతం నమోదు చేయడం లేదు. ఆస్పరి మండలం కైరుప్పలో సోలార్ ప్యానెల్, డేటా లాగర్ దెబ్బతిని పని చేయడం లేదు.

● దేవనకొండ మండలం ఈదురదేవరబండ ఏడబ్ల్యూఎస్‌కు సక్రమంగా కంచె వేయలేదు. అక్కడ ఏర్పాటు చేసిన సెన్సార్ పని చేయడం లేదు. రెయిన్‌గేజ్ నీరు, దుమ్ముతో నిండిపోయింది. దేవనకొండలో ఎనిమోమీటర్ పాడైపోయింది. రెయిన్‌గేజ్ దుమ్ము, ఇతర చెత్తతో నిండిపోవడంతో వర్షపాతం నమోదు కావడం లేదు. గుండ్లకొండ ఏడబ్ల్యూఎస్ రెయిన్ గేజ్ వంగిపోయింది. నీరు, దుమ్ముతో నిండిపోయింది. హాలహర్వి మండలం గూళ్యం ఏడబ్ల్యూఎస్ టిప్పింగ్ బకెట్‌లో దుమ్ము చేరడంతో వర్షపాతం నమోదు కావడం లేదు.

● తాలుకా కేంద్రం పత్తికొండ ఏడబ్ల్యూఎస్ టిప్పింగ్ బకెట్‌లో దుమ్ము చేరడంతో వర్షపాతం నమోదు కావడం లేదు. విండ్ వేన్ చెడిపోయింది. పందికోనలో ఎనిమోమీటర్, విండ్ వేన్ లేదు. మండల కేంద్రం మద్దికెరలో టిప్పింగ్ బకెట్‌లో దుమ్ముతో నిండిపోవడంతో వర్షపాతం నమోదు కావడం లేదు.

● జిల్లాలో ఏఆర్‌జీఎస్‌లు 58 ఏర్పాటు చేస్తే.. 20 పని చేయడం లేదు. గూడూరు మండలంలో మూడు ఏఆర్‌జీఎస్‌లు చోరీకి గురైయ్యాయి.

ఏడబ్ల్యూఎస్ సేకరించే వాతావరణ వివరాలు

కేంద్ర మార్గదర్శకాలు మేరకు ప్రతి 5 కిలోమీటర్లు విస్తృతి లేదా 7,845 హెక్టార్లకు ఒక ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ (ఏడబ్ల్యూఎస్) ఏర్పాటు చేయాలి. ఏ ప్రాంతంలో ఎంత వర్షం కురిసిందో తెలిస్తే.. అక్కడి నుంచి ఎంత వరద ప్రవాహం వస్తుంది..? ఎటువైపు ప్రవహిస్తుంది..? ఏ నదులు ఉప్పొంగే అవకాశం ఉంది..? ముందే అంచనా వేసి విపత్తుల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చవచ్చు. ఈ కేంద్రాలు ద్వారా వర్షపాతం నమోదుతో పాటు గాలిలో ఉష్ణోగ్రత, గాలిలో తేమ, గాలి వేగం, దిశ, వాతావరణ పీడనం, సూర్యకాంతి సమయం (సౌర వికిరణం) అంచనా వేస్తుంది. ఎప్పటికప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రణాళిక అభివృద్ధి సంఘం వెబ్‌సైట్‌లో నమోదు అవుతుంది.

ఇప్పటికీ పాత పద్ధతే

ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేసినా.. నిర్వహణ లోపం కారణంగా రెవిన్యూ అధికారులు పాత పద్ధతిలోనే వర్షపాతం నమోదు చేస్తున్నారు. మండల తహసీల్దారు కార్యాలయాల్లో పని చేసే ఏఎస్ఓలు వాన చుక్కలు లెక్కిస్తారు. తహసీల్దారు కార్యాలయం పరిధిలో రెయిన్‌గేజ్‌గా పిలిచే.. అడుగున్నర లేదా రెండడుగులు ఎత్తు ఉండే ఓ డబ్బా, అందులో చిన్నపాటి గాజుసీసా, గరాటు ఉంటుంది.. మిల్లీమీటర్లు, సెంటీమీటర్లు కొలతలు ఉంటాయి. దీని ద్వారా ఏ రోజు ఎంత వర్షం పడిందో లెక్కిస్తారు. ఎంపిక ప్రదేశాల్లో, నిర్దీత ఎత్తులో రెయిన్‌గేజ్ ఏర్పాటు చేస్తారు. వర్షం కురిసినప్పుడు పైన ఉన్న గరాటు ద్వారా గాజు సీసాలోకి వర్షపు నీరు చేరుతుంది. ఆ నీళ్ల ఎంత ఎత్తున చేరితే అన్ని సెంటీమీటర్లు/మిల్లీ మీటర్లు వర్షం పడిందని అంచనా వేస్తారు. చెట్లు, భవనాలకు సమీపంలో, అటుఇటూ గాలికి మళ్లేలా ఉన్న ఎదుడు దిగుడు ప్రదేశాల్లో ఈ రెయిన్‌గేజ్‌లు ఏర్పాటు చేస్తే తప్పుడు లెక్కలు వస్తాయి. ఇప్పటికీ 1871 సంవత్సరం నాటి పాత పద్ధతి ద్వారానే వాన చుక్కలు లెక్కించడం కొసమెరుపు.

జలవనరుల శాఖ పర్యవేక్షణలో..

జలవనరుల శాఖ గాజులదిన్నె ప్రాజెక్టు వద్ద జలవనరుల శాఖ ఆటోమేటిక్ ఆల్ వెదర్ స్టేషన్ ఏర్పాటు చేసింది. గంట గంటకు, 24 గంటలకు వర్షపాతం, సోలార్ రేడియేషన్ (సూర్యకాంతి సమయం), గాలి వేగం, విండ్ డైరెక్షన్ గాలి వీచేదిశ, నీటి ఆవిరి, వాతావరణంలో తేమ శాతం అంచనా వేస్తున్నారు. అహ్మదాబాద్‌కు చెందిన అజిస్తా అనే ప్రైవేటు సంస్థ నిర్వహణలో ఉంది. గోరుకల్లు జలాశయం, సుంకేసుల బ్యారేజీ, బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్ద మరో మూడు ఆటోమేటిక్ ఆల్ వెదర్ స్టేషన్లు కొత్తగా ఏర్పాటుకు ఇరిగేషన్ శాఖ శ్రీకారం చుట్టింది.


దేవనకొండలో ఏడబ్ల్యూఎస్ కేంద్రం దుస్థితి

జిల్లాలో ఏడబ్ల్యూఎస్, ఏఆర్‌జీఎస్‌లు పని తీరు ఇలా

కేంద్రాలు	ఏర్పాటు చేసినవి	పని చేస్తున్నవి	పని చేయనివి
ఏడబ్ల్యూఎస్	101	60	41
ఏఆర్‌జీఎస్	58	38	20
మొత్తం	159	98	61

రైతులకు వరం..

అన్నదాత సుఖీభవ పథకం

- జూన్‌లో అమలుకు సిద్ధం
- మహానాడు వేదికపై సీఎం చంద్రబాబు ప్రకటన
- ఉమ్మడి జిల్లాలో 4.50 లక్షల మంది రైతులకు లబ్ధి
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు



కర్నూలు అగ్రికల్చర్, మే 27 (ఆంధ్రజ్యోతి): రైతుల పాలిట వరంగా అన్నదాత సుఖీభవ పథకం మారనుంది. జూన్ నెలలో రైతుల కోసం ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనుంది. కడపలో జరుగుతున్న మహానాడు వేదికపై సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు ఈవరాన్ని ఇచ్చారు. జూన్‌లోనే అమలు చేస్తామని ప్రకటించారు. దీంతో ఉమ్మడి జిల్లాలోని 4.50 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు అవగాహన కల్పించి..

'అన్నదాత సుఖీభవ' కింద అర్హులైన ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు సాయం అందిస్తున్నామని ఎన్నికల వేళ చంద్రబాబు హామీఇచ్చారు. దీన్ని జూన్‌లో అమలు చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతులకు అవగాహన కల్పించి ఈ పథకం లబ్ధికి రైతు సేవా కేంద్రాల్లో అవసరమైన వివరాలన్నీ సమర్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందులో భాగంగా గత పది రోజులుగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో అర్హత ఉన్న 4.50 లక్షల మంది రైతుల్లో దాదాపు 90 శాతం మంది రైతులు తమ ధృవపత్రాలను రైతు సేవా కేంద్రాల్లో అందించారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు రైతులు తమ వివరాలను రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకుంటున్నారు. ప్రభుత్వం గతంలో ఈ నెల 20 వరకే రైతు సేవా కేం ద్రాల్లో తమ పత్రాలను అందించాలని ఉత్తర్వులు జారీ చేసిం ది. వ్యవసాయ శాఖ యంత్రాంగంతో పాటు రైతుల విజ్ఞప్తి మేరకు ఈ నెల 25 వరకు ప్రభుత్వం గడువును పెంచింది.

రీసర్వే ఇబ్బందులు..

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు కొంత మంది రైతులకు రీసర్వే ఇబ్బందులు తెచ్చి పెడుతోంది. ఈ సర్వేలో భాగంగా ఏళ్ల తరబడి ఉన్న సర్వేనెంబర్ల స్థానంలో ల్యాండ్ పార్సిల్ మ్యాప్ (ఎల్‌పీఎం) తీసుకువచ్చారు. వైసీపీ పుణ్యమా అని రీసర్వే సమయంలో నలుగురు ఐదుగురు రైతులతో కలిపి ఒకే ల్యాండ్ పార్సిల్ మ్యాప్ నెంబరును కేటాయించారు. ఆ మేరకు హక్కు పత్రాలు కూడా అందించారు. అయితే ల్యాండ్ పార్సిల్ మ్యాప్‌లో ఏ రైతు పేరు నమోదు చేస్తే.. మిగలిన రైతుల భూమి విస్తీర్ణం కూడా ఆ రైతు పేరు మీదనే నమోదైంది. ఇలాంటి ఉమ్మడి ఎల్‌పీఎం నెంబర్ అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధి పొందేందుకు అడ్డంకిగా మారిందని వ్యవసాయ శాఖ అధికార వర్గాలు తెలిపాయి. ల్యాండ్ పార్సిల్ మ్యాపింగ్ కారణంగా ఒక రైతు పేరును మాత్రమే రికార్డుల్లో ఉండటంతో మిగతా వారికి ఈ పథకం అందించేందుకు కష్టమవుతుందని అధికారులు చెబుతున్నారు. దీంతో పాటు ఆధార్ నెంబర్లు సరిగ్గా లేకపోవడం, మొబైల్ నెంబరు ఆధార్ లింకింగ్ వంటి సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. ఈ అడ్డంకులను వెంటనే పరిష్కరించి అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకాన్ని వర్తింపజేసేందుకు చర్యలు చేపట్టాలని రైతులు మొర పెట్టుకుంటున్నారు.

కలెక్టరేట్‌లో ప్రజాభిప్రాయ సేకరణ జరిపించాలి


- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు


మాట్లాడుతున్న శ్రీనివాసరావు

కర్నూలు న్యూసిటీ, మే 28 (ఆంధ్రజ్యోతి): నగర శివారులోని ఆల్కాలిస్ ఫ్యాక్టరీలో నూతన పరిశ్రమ ఏర్పాటు కోసం ప్రజాభిప్రాయ సేకరణ కలెక్టరేట్‌లో నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్య భవన్‌లో జిల్లా కార్యదర్శి డి. గౌస్‌దేశాయ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాండ్రపాడులో ఏర్పాటు చేస్తున్న నూతన పరిశ్రమ వల్ల స్థానికులతో పాటు కర్నూలు నగరవాసులు కూడా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఈ నెల 14న ఫ్యాక్టరీ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ అప్రజాస్వామికంగా జరిగిందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కలెక్టరేట్‌లో నిర్వహించి లైవ్ వీడియో తీయాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకుడిపై అక్రమ కేసు బనాయించడం ఎంతవరకు సమంజమసమని ఆయన మండిపడ్డారు. ఫిర్యాదు రాకముందే సీపీఎం నాయకుడు వెంకటేశ్వర్లను బలవంతంగా దొంగతనం కేసు పెట్టి మూడు రోజులపాటు పోలీసుస్టేషన్ చుట్టూ తిప్పడం సరికాదన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదన్నారు. నూతన పరిశ్రమలో జరుగుతున్న రసాయనాల గురించి ప్రజలకు వాస్తవాలు చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు సంతృప్తిగా లేరన్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టులను పోలీసులు కాల్చిచంపడం హేయమైన చర్య అన్నారు. అదే విధంగా తెనాలిలో యువకులను పోలీసులు నడిరోడ్డుపై కొట్టడం అమానుషచర్యగా భావించాలన్నారు. పోలీసులే శిక్షలు వేస్తే కోర్టులు, మానవ హక్కుల సంఘాలు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కేవీ.నారాయణ, రామకృష్ణ, రాముడు, రాధాకృష్ణ, ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

రెండో రోజూ తెలుగు తమ్ముళ్ల జోష్

కడప మహానాడులో ఉమ్మడి జిల్లా శ్రేణులు




అధినేత, సీఎం చంద్రబాబుతో మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్సీ బీటీ నాయుడు



టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎమ్మెల్యేలు శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి



విక్టరీ చూపుతున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ




వేదికపై రాజశేఖర్, సుబ్బారెడ్డి, తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, నాగేశ్వరరావు... చంద్రబాబుతో ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి



టీడీపీ సీనియర్ నాయకుడు తుగ్గలి నాగేంద్ర, ఇతర నాయకులు



చంద్రబాబు కటౌట్‌తో టీడీపీ నాయకులు

కర్నూలు, మే 28 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తలు మహా పండుగా భావించే మహానాడు రెండో రోజు బుధవారం ఉమ్మడి కర్నూలు టీడీపీ శ్రేణులు సందడి చేశాయి. కడప జిల్లాలో మహానాడు కార్యక్రమంలో కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కీలక నాయకులు పాల్గొన్నారు. పలువురు నాయకులతో కలసి ఫొటోలు తీయించుకున్నారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల అధ్యక్షులు పి.తిక్కారెడ్డి, మల్లెల రాజశేఖర్, మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, కర్నూలు, నంద్యాల ఎంపీలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఎమ్మెల్యేలు బీవీ జయనాగేశ్వరరెడ్డి, బొగ్గుల దస్తగిరి, కేఈ శ్యాంబాబు, గౌరు చరితారెడ్డి, కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, గిత్తా జయసూర్య, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, ఆదోని, ఆలూరు, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జిలు మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, వీరభద్రగౌడ్, మాధవరం రాఘవేంద్రరెడ్డి, కేడీసీసీబీ చైర్మన్ ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, కురబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, వాల్మీకి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ తదితరులు తమ అనుచరులు, కార్యకర్తలతో మహానాడులో సందడి చేశారు.



మహానాడులో కార్యకర్తలకు ఏర్పాటు చేసిన భోజనశాలను పర్యవేక్షిస్తున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



మంత్రి టీజీ భరత్



మాజీ ఎంపీ సంజీవ్ కుమార్

బైక్, వాహనం ఢీ.. వ్యక్తి మృతి

ఆదోని రూరల్, మే 28 ఆంధ్రజ్యోతి): బైక్, పండ్ల వాహనం ఢీ కొని ఓ వ్యక్తి మృతిచెందాడు. వివరాల మేరకు.. కౌతాళం మండలం హాల్వి గ్రామానికి మఠపతి రాజశేఖర్(45), తన కుమారుడు సిద్దేష్‌కు వేద పపండితుల పరీక్ష రాయించేం దుకు బుధవారం ఆదోని మండలం సంతేకు డ్లూరు గ్రామానికి బైక్‌పై వచ్చారు. పరీక్ష అనంతరం తిరిగి స్వగ్రామానికి బయలు దేరారు. అయితే కుప్పగల్ గ్రామ సమీపంలో వీరికి ముందుగా వెళుతున్న వాహనం స్లో కావడంతో ఓవర్ టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న బొప్పాయి పండ్ల వాహనం వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తండ్రి గుంతలో పడి అక్కడికక్కడే మృతిచెందగా, కుమారుడు సిద్ధేష్‌కు గాయాలయ్యాయి. స్థానికులు ఏరియాసుపత్రికి తరలించారు. పెద్దతుంబళం ఎస్ఐ మహేష్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



రాజశేఖర్ (ఫైల్)

విద్యుదాఘాతంతో కౌలు రైతు..

మంత్రాలయం, మే 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బసాపురం-52 గ్రామానికి చెందిన పిచ్చిగుంట్ల శంకరన్న (45) అనే కౌలు రైతు పొలంలో విత్తనాలు నాటుతుండగా.. విద్యుత్ షాట్ సర్క్యూట్‌కు గురై మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం జరిగింది. తుంగభద్ర గ్రామానికి చెందిన నవీన్ స్వామికి చెందిన నాలుగెకరాలు శంకరన్న కౌలుకు తీసుకుని సాగు చేసుకుంటూ జీవిస్తున్నాడు. నాలుగు రోజుల నుంచి వర్షాలు పడుతుండటంతో బుధవారం విత్తనం నాటి బోరు ఆన్ చేస్తుండగా.. విద్యుదాఘాతానికి గురయ్యాడు. పక్కనే ఉన్న రైతులు, కుటుంబ సభ్యులు ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలిస్తుండగా.. మార్గమధ్యంలోనే మృతి చెందాడు. శంరన్నకు భార్య పార్వతి, ఒక కొడుకు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. కేసు నమోదు చేసి రైతు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించినట్లు మాధవరం హెడ్ కానిస్టేబుల్ వీరేష్ తెలిపారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో భార్యా పిల్లలు రోదిస్తున్న దృశ్యం పలువురిని కంట తడి పెట్టించింది.



శంకరన్న(ఫైల్)


వృద్ధుడి ఆత్మహత్య

నంద్యాల టౌన్, మే 28(ఆంధ్రజ్యోతి): నంద్యాల పట్టణ శివారుల్లోని విజయ డెయిరీ వద్ద ఆళ్లగడ్డకు చెందిన దస్తగిరి (70) అనే వ్యక్తి అనారోగ్య సమస్యలతో విషద్రావణం తాగి ఆత్మహత్య చేసుకున్నారు. బుధవారం స్థానికులు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తాలుకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బస్సుపై దుండగుల దాడి..

- ప్రయాణికురాలికి గాయాలు

వెల్దుర్తి, మే 28(ఆంధ్రజ్యోతి): దుండగులు బస్సుపై దాడి చేయడంతో ప్రయాణికురాలు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన మేరకు.. ఏపీ40 జడ్ 0612 నెంబరు ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు హైదరాబాద్ నుంచి చిత్తూరు జిల్లా మదనపల్లెకు వెళుతోంది. మార్గమధ్యలో మంగళవారం అర్ధరాత్రి వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డిపల్లె గ్రామ సమీపంలో బస్సుపై గుర్తుతెలియని దుండగులు గంటతో దాడిచేశారు. దొంగలు దాడిచేశారని భావించిన డ్రైవర్ మల్లిఖార్జున కొంతదూరం తర్వాత బస్సును నిలిపాడు. ఈ దాడిలో బస్సు అద్దాలు ధ్వంసం కాగా, కిటికీ పక్కన కూర్చున్న కదిరికి చెందిన భవిష్య అనే యువతి తలకు గాయాలయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడ్డ ప్రయాణికురాలు

యువకుడిపై పోక్సో కేసు నమోదు

శిరివెళ్ల, మే 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక అదృశ్యమైన ఘటనలో ఓ యువకుడిపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిన్నపీరయ్య బుధవారం తెలిపారు. ఈనెల 19వ తేదీ నుంచి బాలిక కనిపించక పోవడంతో తల్లిదండ్రులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

మద్దిలేటి స్వామి హుండీ లెక్కింపు

బేతంచెర్ల, మే 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన మద్దిలేటి నరసింహస్వామి క్షేత్ర హుండీ లెక్కింపు బుధవారం చేపట్టారు. దేవాదాయ శాఖ అధికారి జనార్దన్ సమక్షంలో స్వామి, అమ్మవార్ల హుండీ లెక్కించారు. 62రోజుల కానుకల ద్వారా రూ.67,09,930ల నగదు సమకూరిందని ఈవో తెలిపారు. 40 గ్రాముల బంగారం, 1.9కేజీల వెండి వచ్చినట్లు తెలిపారు. వేద పండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

రూ.31 కోట్లకు ఐపీ పెట్టిన గోస్పాడు వాసి

- 88 మందికి నోటీసులు
- కర్నూలుకు చెందిన వ్యాపారికి రూ.5 కోట్ల అప్పు



నంద్యాల టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): గోస్పాడు మండలానికి చెందిన గంగుల వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తి రూ.31 కోట్లకు ఐపీ పెట్టినట్లు సమాచారం. గతంలో ఆయన రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవాడు. వ్యాపారం బాగుందని చాలా మంది రైతులు, చిన్న వ్యాపారాలు చేసుకునేవారు, నంద్యాల పట్టణం, గోస్పాడు చుట్టు పక్కన ఉన్న పల్లెల వారు కూడా ఆయనకు అప్పులిచ్చారు. అందరి డబ్బులు దండుకుని ఆయన కర్నూలుకు నివాసం మార్చినట్లు సమాచారం. వెంకటేశ్వర రెడ్డి తన వద్ద కేవలం ఇల్లు, కొంత స్థలం ఉందని అప్పులిచ్చిన 88 మందికి ఐపీ నోటీసులు ఇచ్చి టోపి పెట్టాడు. దీంతో బాధితులు ఏమీ చేయాలో అర్థం కానీ పరిస్థితుల్లో ఉన్నారు ఇందులో లాయర్లు, వైద్యులు, న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు కూడా ఉన్నారు. కర్నూలుకు చెందిన ఒక వ్యాపారి వద్ద ఏకంగా రూ.5కోట్లు అప్పు తీసుకున్నారు. అలాగే ఒక విశ్రాంత డీఎస్పీ కి రూ.25లక్షలు ఇవ్వాలి. కర్నూలుకు చెందిన మరో వ్యాపారికి రూ.2.75 కోట్లు, పాములపాడుకు చెందిన వ్యాపారికి రూ.1.5 కోట్లు, హైదరాబాద్‌కు చెందిన మరో వ్యాపారికి రూ.1.3 కోట్లు, కోవెలకుంట్లకు చెందిన వ్యక్తికి రూ.1కోటి ఇలా సుమారుగా 88 మంది వద్ద అప్పులు తీసుకుని నోటీసులు ఇచ్చాడు. రూ.50 లక్షల లోపు ఉన్నవారు సుమారుగా 18 వరకు ఉన్నారు. మిలిగిన వారందరూ రూ.2.5 లక్షల నుంచి అప్పులు ఇచ్చారు. కర్నూలులో ఉన్న అతని ఇంటిని నగరానికి చెందిన ఓ వైసీపీ నాయకుడు అప్పు కింద తీసుకున్నట్లు సమాచారం. గోస్పాడులో ఉన్న 6 ఎకరాల పొలాన్ని ఆళ్లగడ్డకు చెందిన ప్రజాప్రతినిధులు అప్పు కింద తీసుకున్నట్లు సమాచారం. బాధితులు త్వరలో జిల్లా ఉన్నతాధికారులను కలవనున్నట్లు సమాచారం.

గందరగోళంగా పదోన్నతి కౌన్సెలింగ్

- హడావుడి నిర్ణయాలపై స్కూల్ అసిస్టెంట్ల మండిపాటు

నంద్యాల ఎడ్యుకేషన్, మే 28 (ఆంధ్రజ్యోతి): స్కూల్ అసిస్టెంట్లకు గ్రేడ్-2 హెచ్ఎంలుగా పదోన్నతి కల్పించే విషయంలో ఉన్నతాధికారుల హడావుడి నిర్ణయాలపై ఉపాధ్యాయులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సాధారణంగా ప్రధానోపాధ్యాయుల బదిలీలు పూర్తయ్యాక స్కూల్ అసిస్టెంట్లకు 30వ తేదీన గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు కల్పించాల్సి ఉంది. అయితే పదోన్నతుల లిస్టులో ఉన్న ఎస్ఏలకు మంగళవారం రాత్రి సమచారం ఇచ్చి బుధవారం ఉదయాన్నే హాజరు కావాలని సందేశాన్ని పంపించారు. సుదూరం ప్రాంతాల్లో ఉన్న ఉపాధ్యాయులు హడావుడిగా బుధవారం ఉదయానికి కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి చేరుకున్నారు. తీరా ప్రధానోపాధాయుల బదిలీలు జనరేట్ కాకపోవడంతో గ్రేడ్-2 పదోన్నతులు నిలిచిపోయాయి.

బుధవారం 132 పోస్టులకు గానూ 271 మంది ఉపాధ్యాయులను కౌన్సెలింగ్‌కు పిలిచారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాచిన ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయుల బదిలీలు జనరేట్ కాకపోవడంతో పోస్టుల ఖాళీల సమాచారం లేదని, బుధవారం రాత్రికి జనరేట్ అయితే ఖాళీలను వెంటనే వాట్సాప్ ద్వారా సమాచారం తెలియజేస్తామని అధికారులు వారికి తెలిపారు. అలాగే గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయుల ప్రొవిజనల్ లిస్టులో పేర్లు ఉన్న ప్రతి ఒక్కరూ గురువారం కూడా హాజరు కావాలని, నాట్ విల్లింగ్ ఇచ్చిన వారు కూడా హాజరు కావాలని చెబుతూ వెనక్కి పంపించారు. దీంతో పలువురు ఉపాధ్యాయ, ఉపాధ్యాయ సంఘాలు మండిపడు తున్నాయి.

జిల్లాలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్

- కేంద్ర వ్యవసాయ బృందం 135 గ్రామాల్లో పర్యటన: కేవీకే శాస్త్రవేత్త ధనలక్ష్మి

బనగానపల్లె, మే 28(ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లా వ్యాప్తంగా వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్, వ్యవసాయ దిగుబడిని పెంచడానికి వ్యవసాయ శాస్త్రవేత్తలను, రైతులను అనుసంధానించే లక్ష్యంతో ఈనెల 29నుంచి జూన్ 12 వరకు 15 రోజుల పాటు జిల్లా అంతటా రైతులతో అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్టు, హెడ్ ధనలక్ష్మి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేఖర్లతో మాట్లాడు తూ భారత ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వశాఖ, భారత వ్యవసాయ పరిశోధన మండలి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రచారాన్ని రాష్ట్ర వ్యవసాయ, ఇతర విభాగాల మద్దతుతో యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రం క్షేత్రస్థాయిలో అమలు చేస్తోందన్నారు. రైతులు ఈ సదస్సుల్లో చురుగ్గా పాల్గొని వ్యవసాయాన్ని మెరుగుప రుచుకోవాలని అన్నారు.



సీమ అభివృద్ధిపై మహానాడులో తీర్మానం చేయాలి

నంద్యాల రూరల్ మే28 (ఆంధ్రజ్యోతి): కడపలో జరుగుతున్న మహానాడులో రాయలసీమ అభివృద్ధి, సంక్షేమంపై తీర్మానం చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను తెలుగుదేశం ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో మాట్లాడుతూ.. టీడీపీ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఒక కీలకమైన దశ, దిశను మహానాడులో ప్రకటించాలని అన్నారు. రాయలసీమకు నీటి వనరులు అందించే హంద్రీ, నీవా, గాలేరు, నగరి సిద్ధేశ్వరం అలుగు, గుండ్రేవుల ప్రాజెక్టులను పూర్తి చేసేలా తీర్మానం చేయాలని కోరారు. అలాగే సీపీఐ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, ఆగస్టు 22 నుంచి 25 వరకు ఒంగోలులో రాష్ట్ర మహాసభలు, సెప్టెంబర్‌లో 25, 26 వ తేదీల్లో చండీఘర్‌లో జాతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యవర్గ సభ్యులు రాయచంద్రయ్య, రామాంజనేయులు, జిల్లా నాయకులు రంగనాయుడు, బాబాఫక్రుద్దీన్, ప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందొచ్చు

- ప్రభుత్వ ప్రోత్సాహకాలు, రాయితీలను పొందండి
- రాబోయే రోజుల్లో ఉద్యం పోర్టల్‌కు అధిక ప్రాధాన్యం
- జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ అరుణ



మాట్లాడుతున్న జీఎం అరుణ

కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్ మే 28 (ఆంధ్రజ్యోతి): ఉద్యం పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకోవడంతో భవిష్యత్తులో వ్యాపారులు సైతం పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందే అవకాశ ముందని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ అరుణ అన్నారు. బుధవారం కార్యాలయంలో సూక్ష్మ, చిన్న తరహ పరిశ్రమల ప్రతినిధులతో ఉద్యం పోర్టల్‌పై అవగాహన ఏర్పాటుచేశారు. ఉద్యం పోర్టల్‌లో పేర్లను నమోదు చేసుకోవటంతో ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలు, రాయితీలను పొందవచ్చు అన్నారు. కొన్ని సందర్భాల్లో టెండర్లలో పాల్గొనేవారికి ఉద్యం నమోదు ప్రా మాణికంగా, అర్హతగా చూస్తున్నారన్నారు. అందువల్ల సూక్ష్మ, చిన్నతరహ పరిశ్రమల నిర్వాహకులు తమ పేర్లను ఇందులో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వాలు ఉద్యం పోర్టల్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పరిశ్రమల అభివృద్ధి అధికారి డానియేలు తదితరులు పాల్గొన్నారు.

పెట్నికోటలో ఉద్రిక్తత ..

- గనిలో విద్యుదాఘాతానికి గురైన కార్మికుడు మృతి
- మృతదేహంతో యజమాని ఇంటి ముందు నిరసన
- సీఐ రమేష్‌బాబు జోక్యంతో సద్దుమణిగిన వివాదం

కొలిమిగుండ్ల, మే 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెట్నికోట గ్రామంలో నాపరాతి గనిలో కూలీ పనికి వెళ్లి విద్యుదాఘాతానికి గురై తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ కార్మికుడు మృతిచెందిన విషయం తెలిసిందే. గని యజమాని నిర్లక్ష్యం కారణంగానే కార్మికుడు బోయ నాగేశ్వరరావు(40) మృతి చెందాడని కుటుంబ సభ్యులు, బంధువులు బుధవారం నిరసనకు దిగారు. పెట్నికోట గ్రామంలోని గని యజమాని కొండయ్య ఇంటి ముందు మృతదేహాన్ని ఉంచి, న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 20న సంఘటన జరిగి, నంద్యాల, కర్నూలు, తిరుపతి ఆసుపత్రుల్లో వారం రోజు లుగా చికిత్సలు పొందుతున్నా, గని యజమాని కనీస సహాయం అందించ లేదని కుటుంబ సభ్యులు ఆవేదన చెందారు. న్యాయం జరిగేవరకు మృత దేహాన్ని తరలించేదిలేదని పేర్కొన్నారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులు నచ్చజెప్పినా వినకవడంతో సీఐ రమేష్‌బాబు చేరుకొని బాధితులకు నచ్చజెప్పారు. గని యజమానిపై, అతని కుమారుడిపై ఇప్పటికే కేసు నమోదు చేశామని, న్యాయం జరిగేలా చూస్తామని హామీఇచ్చారు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు మృతదేహానికి దహనసంస్కారాలు నిర్వహించారు.



బాధితులతో మాట్లాడుతున్న పోలీసులు

ధర్నాను జయప్రదం చేయండి: సీపీఐ


పోస్టర్లు విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

కర్నూలు కల్చరల్, మే 28(ఆంధ్రజ్యోతి): పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరుతూ జూన్ 2న సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు అన్ని మండల కేంద్రాల్లో చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని సీఆర్ భవన్‌లో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని, రైతులకు పెట్టుబడుల కింద ఇస్తామన్న రూ.20వేలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. 90 శాతం సబ్సిడీతో రైతులకు ఎరువులు, విత్తనాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.జగన్నాథం, సహాయ కార్యదర్శి మునెప్ప, నగర సహాయ కార్యదర్శులు మహేష్, శ్రీనివాసరావు, నగర కార్యవర్గ సభ్యులు గిడ్డమ్మ, సోమన్న, నాగరాజు పాల్గొన్నారు.

ఈ.తాండ్రపాడులో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి


ఈ.తాండ్రపాడులో పర్యటిస్తున్న శ్రీనివాసరావు

కర్నూలు రూరల్ మే 28(ఆంధ్రజ్యోతి): కర్నూలు రూరల్ మండలం ఈ.తాండ్రపాడు గ్రామంలో బుధవారం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పర్యటించారు. పరిశ్రమలతో వస్తున్న దుష్ఫలితాల గురించి గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమ నుంచి వచ్చే వాసన వలన ఆయాసం వస్తోందని మహిళలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వాతావరణ కాలుష్యంతో పంటలు పండటం లేదని, దిగుబడి రావడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల బోర్లువేస్తే నీళ్లు ఎర్రగా వస్తున్నాయని గ్రామస్థులు సీపీఎం నాయకుల దృష్టికి తెచ్చారు. ఆయన వెంట ఈ.తాండ్రపాడు గ్రామ సర్పంచు బాలా పీరా, సీపీఎం నాయకులు పీఎస్ రాధాకృష్ణ, రామకృష్ణ, కేవీ నారాయణ, ఎండీ ఆనంద్‌బాబు, రాముడు, రాజశేఖర్, గురుశేఖర్ ఉన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

కర్నూలు కలెక్టరేట్, మే 28(ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలని బుధవారం హెచ్‌డీఎస్ సభ్యులు పీటీ సాయిప్రదీప్ కలెక్టర్ రంజిత్ బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని పారిశుధ్యం, భద్రతా (సెక్యూరిటీ) తదితర వంటి నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో 2019-23లో పనిచేసిన ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు హెచ్‌డీఎస్ నిధులను నియమాలు, నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేసి, ఎటువంటి అనుమతి లేకుండా పరికరాలను, ఇతర వాటిని కొనుగోలు చేసి కోట్లల్లో మింగేశారని ఆరోపించారు. సెక్యూరిటీ ఏజెన్సీ ఎక్స్‌పర్ట్స్ వారు ఒప్పందం ప్రకారం 212 మంది భద్రతా సిబ్బందిని నియమించాలని, కానీ వాస్తవానికి 170 మంది సిబ్బంది మాత్రమే విధుల్లో ఉన్నారన్నారు. అయితే కాంట్రాక్టరు 212 మంది సిబ్బందికి పూర్తి చెల్లింపును మోసపూరితంగా క్లయిమ్ చేసి రాష్ట్ర ఖజానాకు కోట్లల్లో నష్టం వాటిల్లింది అన్నారు. ఏ1 పారిశుధ్య ఏజెన్సీ సబ్ కాంట్రాక్టర్ ప్రభుత్వానికి కార్మికులకు సంబంధించిన పీఎఫ్ డబ్బు చెల్లించకుండా భారీ అవినీతికి పాల్పడ్డారని, వీటిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

రేపు జాబ్ మేళా

కర్నూలు ఎడ్యుకేషన్, మే 28(ఆంధ్రజ్యోతి): స్థానిక అబ్బాస్ నగర్‌లోని రవీంద్ర మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 30న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల వ్యవస్థాపక అధ్యక్షుడు జి.పుల్లయ్య బుధవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు శుక్రవారం ఉదయం 9.30 గంటలకు హాజరు కావాలన్నారు. ఈమేళాలో 16 కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. పదో తరగతి, ఇంటర్, ఏదైనా డిగ్రీ చదివి 18 సంవత్సరాలు పైబడి 35 సంవత్సరాలలోపు వయసు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. వివరాల కోసం 79934477317 నెంబరును సంప్రదించాలని సూచించారు.

నకిలీ విత్తనాలను కొనుగోలు చేయొద్దు

సి.బెళగల్, మే 28(ఆంధ్రజ్యోతి): నకిలీ విత్తనాలను కొనుగోలు చేయొద్దని మండల వ్యవసాయ అధికారి మల్లేష్‌కుమార్ రైతులకు సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలో ముందస్తు కురుస్తున్న వర్షాలకు విత్తన దుకాణ యజమానులు ఇచ్చే నకిలీ విత్తనాలు వేసి నష్టపోవద్దని, ప్రతి రైతు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు.

సారా స్థావరాలపై దాడులు

కర్నూలు అర్బన్, మే 28(ఆంధ్రజ్యోతి): నవోదయం-2లో భాగంగా నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ విస్తృత దాడులు చేసింది. బుధవారం కల్లూరు మండలం కొల్లంపల్లి తండాలో నిర్వహించిన దాడుల్లో 1,325 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. బెల్లం సరఫరా చేసిన వ్యక్తులను గుర్తించి కేసులు నమోదు చేస్తామని సీఐ చంద్రహాస్ తెలిపారు. అనంతరం చెన్నమ్మ సర్కిల్ వద్ద మరో ముగ్గురిని అదుపులోకి తీసుకుని 46 బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. ఈదాడుల్లో ఎన్ఫోర్స్‌మెంట్ సీఐ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఐలు రెహనా, నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

కర్నూలు క్రైం, మే 28 (ఆంధ్రజ్యోతి): నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వక్కెర వాగు సమీపంలో సుంకులమ్మ గుడి వద్ద బుధవారం రాత్రి పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి రూ.2,250 నగదు స్వాధీనం చేసుకున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

సి.బెళగల్, మే 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన సి.బెళగల్‌లో బుధవారం సైబర్ నేరాలపై ప్రజలకు ఎస్ఐ పరమేష్‌నాయక్ అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్లలో అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే మేస్‌జ్‌లను నమ్మి మోసపోవద్దన్నారు. టీడీపీ నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.




టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు, ఓర్వకల్లులో... టీజీవీ కళాక్షేత్రంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న పత్తి ఓబులయ్య, మహ్మద్‌మియా, రంగస్థల కళాకారులు

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

కర్నూలు న్యూసిటీ, మే 28(ఆంధ్రజ్యోతి): నగర పాలక కార్యాలయంలో బుధవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కార్పొరేషన్ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 1982లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు ఖ్యాతిని ప్రపంచ దేశాలకు విస్తరింపజేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. పేదలకు రూ.2కే బియ్యం, తాలూకా వ్యవస్థ నుంచి మండల వ్యవస్థ రూప కల్పన, మహిళలకు సమాన ఆస్తి వాటా హక్కు వంటి గొప్ప సంస్కరణలకు నాంది పలికారని కొనియాడారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి కె.విశ్వేశ్వరరెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ చండీప్రసాద్, ఇన్‌చార్జి ఎస్ఈ శేషసాయి, టీపీఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు రామకృష్ణ, స్వర్ణలత, మంజూర్ బాషా, సుబ్బన్న పాల్గొన్నారు.

● జిల్లా పరిషత్ మినీ సమావేశ భవనంలో ఎన్టీఆర్ చిత్రపటానికి జడ్పీ సీఈఓ జి.నాసరరెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జి.నాసరరెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ పెద్ద సినిమా నటుడు, నిర్మాత, రాజకీయ నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బారెడ్డి, అధికారులు సరస్వతమ్మ, నాగేంద్రప్రసాద్, జితేంద్ర, పుల్లయ్య, బసవశేఖర్, ఉద్యోగులు ప్రసాద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

● జిల్లా పరిషత్ ఆవరణలోని విశ్వేశ్వరయ్య భవన్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో ఎస్ఈ వి.రామచంద్రారెడ్డి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కర్నూలు ఈఈ ఎస్‌సీఈ మద్దన్న, డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్ర, డీఈలు రవీంద్రనాథరెడ్డి, శ్రీనివాసులు, కర్రెన్న, ఏఈలు ముక్తార్, అమర్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలి

కర్నూలు అర్బన్: దివంగత మాజీ సీఎం ఎన్‌టీ రామారావుకు భారత రత్న ఇవ్వాలని డీసీసీబీ చైర్మన్, కోడుమూరు టీడీపీ ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విష్ణు వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని గ్రహించి ప్రజలు మరో సారి టీడీపీకి అఖండ విజయాన్ని అందించారన్నారు. కార్యక్రమంలో పి.హరినాథ్‌చౌదరి, ఆర్. బాబురావు, పుల్లయ్య చౌదరి, ఎల్లప్ప పాల్గొన్నారు.

ఓర్వకల్లు: మండల కేంద్రమైన ఓర్వకల్లులో టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండలంలోని కన్నమడకల, పూడిచర్ల, నన్నూరు, ఉయ్యాలవాడ, హుశేనాపురం, సోమయాజుల పల్లె తదితర గ్రామాల్లో టీడీపీ నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, రామకోటేశ్వరరావు, అబ్దుల్లా, అల్లాబాబు, యాసీన్ బాషా, కురువ సుంకన్న, సంజీవ, రామకృష్ణ పాల్గొన్నారు.

సి.బెళగల్: సి.బెళగల్ ఎన్టీఆర్ పార్కులో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి టీడీపీ నాయకులు బాలాజీ వెంకటేష్, నల్లన్న తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో హనుమంతు, సోమేశ్వరరెడ్డి, బడెసా కర్రె తాత, కొండన్న పాల్గొన్నారు.

తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్

కర్నూలు కల్చరల్: తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా దివంగత చలన చిత్ర కథానాయకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు నిలిచిపోతారని టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య కొనియాడారు. బుధవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు జయంతిని టీజీవీ కళాక్షేత్రంలో నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పత్తి ఓబులయ్య మాట్లాడుతూ పౌరాణిక, చారిత్రక, సాంఘిక చిత్రాల్లో ఎన్‌టీఆర్ తనదైన నటనతో కోట్లాది ప్రేక్షకుల ఆరాధ్యదైవంగా నిలిచారని శ్లాఘించారు. కార్యక్రమంలో కళాక్షేత్రం కార్యదర్శి మహమ్మద్‌మియా, ఇతర ప్రతినిధులు జీవీ శ్రీనివాసరెడ్డి, పి. రాజారత్నం, యర్రమ పాండురంగయ్య, వీవీ రమణారెడ్డి, యాగంటీశ్వరప్ప, బలరాముడు, కేవీ రమణ, ఈశ్వరయ్య, కృష్ణ, బాలవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● ఎన్టీయార్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.ప్రకాశ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కె.ప్రకాశ్ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు కేజీ గంగాధరరెడ్డి, డిప్యూటీ లైబ్రేరియన్ వి.పెద్దక్క, లైబ్రేరి యన్లు వజ్రాల గోవిందరెడ్డి, ఎస్ బాషా, బసవరాజు, మగ్బుల్‌బాషా పాల్గొన్నారు.

కర్నూలు ఎడ్యుకేషన్: స్థానిక బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ డా.ఎస్.నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి ఆర్ఐవో ఎస్‌వీఎస్ గురువయ్యశెట్టి, ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రామకృష్ణ విజయ శేఖర్, కృష్ణమోహన్, సోమేష్, పార్థసారథి, గిరిజారాణి, సుజాత పాల్గొన్నారు.

కర్నూలు రూరల్: కర్నూలు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎంపీడీవో జి.రఘునాథ్, కార్యలయ పరిపాలనా ధికారి చంద్రశేఖర్ పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పంచాయతీరాజ్ శాఖ ఏఈ ముక్తార్ బాషా, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, వినోద్, విష్ణు పాల్గొన్నారు.

కర్నూలు క్రైం: జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ నారాయణ, ఏఆర్ పోలీసులు పాల్గొన్నారు.

కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్: స్థానిక పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యాలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి ఏపీ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీరు పీవీ కిషోర్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సీనియర్ పర్యావరణ శాస్త్రవేత్త బీరేంద్రకుమార్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

● ఎన్‌టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని టీడీపీ నాయకుడు పేర పోగు పెద్ద లక్ష్మన్న కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్‌టీఆర్ జయంతి పురస్కరించుకొని కర్నూలు మండలం, బి. తాండ్రపాడులో బుధవారం ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చందు, హనుమన్న, విజయ్, ఈశ్వరయ్య, గిరిబాబు, విజయుడు, ఆనంద్, ప్రకాశ్, శాంతమ్మ పాల్గొన్నారు.


కార్పొరేషన్ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కమిషనర్, అధికారులు


విశ్వేశ్వరయ్య భవన్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న పీఆర్ అధికారులు, ఉద్యోగులు


కర్నూలు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో..


కర్నూలు ఎంపీడీవో కార్యాలయంలో..


ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యాలయంలో..


ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న డీఎస్పీ


నివాళి అర్పిస్తున్న ఆర్ఐవో గురువయ్యశెట్టి


సి.బెళగల్‌లో..

టిక్కెట్ ధరల పట్టికను ఏర్పాటు చేయాలి


థియేటర్ మేనేజర్‌ను ప్రశ్నిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్‌నాయక్

కోడుమూరు, మే 28(ఆంధ్రజ్యోతి): ప్రేక్షకులకు కనిపించే విధంగా టిక్కెట్ ధరల పట్టికను ఏర్పాటు చేయాలని తహసీల్దార్ వెంకటేశ్‌నాయక్ హెచ్చరించారు. స్థానిక శ్రీరామచంద్ర థియేటర్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. తహసీల్దార్ టాకీస్ మేనేజర్‌తో సుబ్రహ్మణంతో మాట్లాడుతూ నిబంధనల ప్రకారం టిక్కెట్ ధరలు ఇవ్వాలని అన్నారు. అలాగే తినుబండారాలు, కూల్‌డ్రింక్స్‌ను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాత్‌రూం శుభ్రత తప్పక పాటించాలని, తాగునీటి సౌకర్యంతోపాటు థియేటర్‌కు ఫైర్, ఎలక్ట్రిషన్ ఫిట్‌నెట్స్, ఫామ్‌బీ, లైసెన్సు తప్పకుండా ఉండాలని చెప్పారు. తహసీల్దార్ వెంట వీఆర్వోలు ఎల్లప్ప, పరమేష్, రంగస్వామి ఉన్నారు.

యోగా తరగతులు ప్రారంభం


యోగా చేస్తున్న అధికారులు

ఓర్వకల్లు మే 28(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన ఓర్వకల్లులో బుధవారం యోగాంధ్రలో భాగంగా శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల పొదుపులక్ష్మి ఐక్య సంఘం భవనంలో ఆయా శాఖ అధికారులకు యోగాపై శిక్షణ ఇచ్చారు.

పరిశుభ్రత పాటించాలి

కోడుమూరు, మే 28(ఆంధ్రజ్యోతి): పరిశుభ్రత పాటించడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని జిల్లా రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శిరీషా అన్నారు. ఋతు క్రమం ఆరోగ్యం, పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుతుస్రావం సమయంలో యోగా, వ్యాయామం చేయడం వలన నొప్పి నుంచి ఉపశమనం కల్గిస్తుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మదన్‌శేఖర్, రఘు, వైద్య బృందం నరసప్ప, ఉమాబాయి, కమాల్‌సాహెబ్, శ్వేత, ఖలీల్ పాల్గొన్నారు.

మహానాడులో టీడీపీ శ్రేణులు

కోడుమూరు రూరల్, మే 28(ఆంధ్రజ్యోతి): వైఎస్సార్ కడప జిల్లాలో జరుగుతున్న టీడీపీ మహానాడుకు వివిధ గ్రామాల నుంచి ఆ పార్టీ శ్రేణులు బుధవారం తరలివెళ్లారు. వెంకటగిరి గ్రామానికి చెందిన రాజు, నారాయణ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు తరలి వెళ్లారు. అలాగే లద్దగిరిలో పట్టె క్రిష్ణ, గుడిసె జయరాముడు గోరంట్లలో కున్నూరు మధుసూదన్‌నాయుడు, గిడ్డయ్య అనుగొండలో రామక్రిష్ణారెడ్డి అమడగుంట్లలో రమేష్, సురేష్, శ్రీనివాసరెడ్డి ఆధ్వ ర్యంలో బస్సుల్లో బయల్దేరారు. అలాగే చిల్లబండ, పులకుర్తి, వర్కూరు, ప్యాలకుర్తి నుంచి టీడీపీ శ్రేణులు కడపకు బయల్దేరారు.


మహానాడు ప్రాంగణంలో వెంకటగిరి టీడీపీ నాయకులు

మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు

కర్నూలు రూరల్: కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడుకు తెలుగు తమ్ముళ్లు భారీగా తరలివెళ్లారు. కోడుమూరు నియోజకవర్గం నుంచి దాదాపు రెండు వందల ప్రత్యేక వాహనాల్లో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. కర్నూలు రూరల్, కర్నూలు అర్బన్, కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ మండలాల నుంచి బుధవారం ఉదయం 8గంటలకు టీడీపీ నాయకుల వాహనాలు కర్నూలులోని విష్ణు ఇంటివద్దకు చేరుకున్నాయి. అక్కడ కోడు మూరు నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఈర్యాలీగా జిల్లా టీడీపీ కార్యాలయం వద్దకు చేరుకొని అక్కడ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం మహానాడుకు బయలు దేరి వెళ్లారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, సర్పంచులు, ఎంపీ టీసీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెలసరి సహజమైన ప్రక్రియ: డీఎంహెచ్‌వో


మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో శాంతికళ

కర్నూలు హాస్పటల్, మే 28(ఆంధ్రజ్యోతి): నెలసరి బాలికల జీవితంలో ఒక సహజమైన ప్రక్రియ అని డీఎంహెచ్‌వో పి.శాంతి కళ అన్నారు. ప్రపంచ రుతుక్రమ పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా బుధవారం నగరంలోని వడ్డెగేరి అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డీఎంహెచ్‌వో మాట్లాడారు. నెలసరి సమయంలో అమ్మాయిలు పరిశుభ్రత పాటించాలని, ప్రతి 6 గంటలకు ఒక్కసారి శానిటరీ ప్యాడ్‌లు మార్చుకోవాలన్నారు. రుతుక్రమ పరిశుభ్రత గురించి ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీలు, సీహెచ్‌వోలు కిషోర బాలికలకు అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో ఆదేశించారు. కార్యక్రమంలో డీపీఎంవో డాక్టర్ ఉమా, డీఐవో నాగప్రసాద్, డెమో శ్రీనివాసుల శెట్టి, డీపీవో విజయరాజు, మెడికల్ ఆఫీసర్ వెంకట ప్రవీణ్ పాల్గొన్నారు.

హంద్రీ గట్టు... చేపలు పట్టు


చేపలు పడుతున్న యువకులు

కోడుమూరు రూరల్, మే 28(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన వర్షాలకు గోరంట్ల వద్ద హంద్రీనదికి జలకళ సంతరించుకోవడంతో యువకులు చేపలు పట్టారు. బుధవారం స్థానికంగా కొందరు యువకులు హంద్రీలో చేపలు పడుతూ కనిపించారు. ఆ యువకులు పొడవాటి కట్టెకు ఇనుప కొక్కెంతో కూడిన దారం కట్టారు. అక్కడే గడ్డి పొరల కింద వానపాములను సేకరించి కవర్లో వేసుకున్నారు. వాటిని ఇనుపకొక్కెనికి ఎరగా పెట్టి నీళ్లలో ఉంచారు. ఎర కోసం వచ్చిన చేపలు గాలానికి తగలగానే పైకి లాగేసి పట్టుకున్నారు.

రీ సర్వేతో సమస్యలు పరిష్కారం

సి.బెళగల్, మే 28(ఆంధ్రజ్యోతి): రీ సర్వేతో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ పురుషోత్తం అన్నారు. బుధవారం మండలంలోని బ్రాహ్మణదొడ్డిలో జరుగుతున్న రీసర్వేను ఆయన పరిశీలించారు.

ప్రేక్షకులకు వసతులు కల్పించాలి



ధరల వివరాలను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

ఆదోని రూరల్, మే 28 (ఆంధ్రజ్యోతి): థియేటర్ల యజమానులు ప్రేక్షకులకు వసతులు కల్పించాలని, ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని డీటీ గుండాల నాయక్ సూచించారు. బుధవారం సీఎస్ డీటీ వలిబాషాతో కలిసి ద్వారకా, సత్యం, రాజశ్రీ సినీ కాంప్లెక్స్‌ను తనిఖీ చేశారు. ఉచితంగా తాగునీరు అందించాలని, టిక్కెట్లు, తినుబండరాల ధరలను పట్టిక వేసి అతికించాలన్నారు. క్రమం తప్పకుండా లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలని, విద్యుత్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లను సమర్పించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న భీమిరెడ్డి కాలనీవాసులు

ఆదోని, మే 28(ఆంధ్రజ్యోతి): తమ కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలని పట్టణంలోని భీమిరెడ్డి కాలనీవాసులు బీజేపీ నాయకుడు మధుసూదన్ శర్మతో ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పార్థసారథిని కలిసి విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే బుధవారం కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీవాసులు మాట్లాడుతూ ఎక్కువగా మైనార్టీలు ఉన్నామని, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు లేవని వాపోయారు. తమ పిల్లలు చదువుకోవడానికి కల్లుబావి, ఆర్ఆర్‌కాలనీలోని పాఠశాలకు వెళ్లాల్సి వస్తోందని చిన్న పిల్లలు అంతదూరం వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీలో ఉర్దూపాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం నిర్మించాలని కోరారు. రోడ్డు, డ్రైనేజీ లేవని, విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో చీకటిలోనే మగ్గుతున్నామని విన్నవించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కాలనీలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నాయకులు ఉపేంద్ర, నాగరాజు గౌడ్, మాబాషా, మస్తాన్ పాల్గొన్నారు.

యోగాపై అధికారుల ప్రతిజ్ఞ

ఆదోని టౌన్, మే 28(ఆంధ్రజ్యోతి): యోగాంధ్రలో భాగంగా బుధవారం మునిసిపల్ కృష్ణ, చైర్‌పర్సన్ లోకేశ్వరి ఆధ్వర్యంలో పట్టణంలోని కోట్ల సర్కిల్‌లో అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ముందుగా శ్రీనివాస సర్కిల్, ఏరియా ఆసుపత్రి, కోట్ల కూడలి మీదుగా మునిసిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. యోగాసనాల ప్రయోజనాలకు ప్రజలకు వివరించారు. కోట్ల కూడలిలో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మునిసిపల్ కార్యాలయం ఆవరణలో ఆసనాలు వేశారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

90 శాతం సబ్సిడీ ఇవ్వాలి

పత్తికొండ టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): సన్న, చిన్నాకారు రైతులకు 90శాతం విత్తనాలు ఇవ్వాలని రైతు సంఘం సహాయ కార్యదర్శి రాజాసాహెబ్, నియోజకవర్గ కార్యదర్శి సురేంద్ర కుమార్, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆర్డీవో కార్యాలయ ఉద్యోగి లక్ష్మీనారాయణకు వినతి పత్రం ఇచ్చారు. కల్తీ నాసిరకం విత్తనాలపై వ్యవసాయాధికారులు తనిఖీలు నిర్వహించి కంపెనీ డీలర్లపైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కౌలు రైతులకు షరతులు లేకుండా రూ.2 లక్షల రుణాలు ఇవ్వాలని కోరారు. నాయకులు పెద్దముని, శ్రీనివాసులు, భగవాన్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

మహానాడులో ఎమ్మెల్యేతో నాయకులు



ఎమ్మెల్యే శ్యాంబాబును కలిసిన వెంకటపతి, బత్తిన

తుగ్గలి, మే 28 (ఆంధ్రజ్యోతి): కడపలో నిర్వహిస్తున్న మహానాడులో పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబును జడ్పీ మాజీ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు, కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర కలిశారు. మాబాషా, దేవేంద్ర, అక్బర్ బాషా, సంజీవ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు బకాయిలు చెల్లించాలి



ఆందోళన చేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

ఆదోని అగ్రికల్చర్, మే 28(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాయలసీమ స్పిన్నింగ్ మిల్లు కార్మికులకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకప్ప డిమాండ్ చేశారు. బుధవారం మిల్లు యాజమాన్యం ఇంటి వద్ద కార్మికులతో కలిసి ఆందోళన చేశారు. మిల్లు మూతపడి 25 ఏళ్ల గడిచినా నేటికీ 150 మంది పైగా కార్మికులకు రావలసిన గ్రాట్యుటీ, పీఎఫ్, పెన్షన్ సమస్యలను పరిష్కరించలేదన్నారు. ఏళ్లుగా కార్మికులు ఆందోళన చేస్తున్నా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సౌరప్ప, నారాయణ, భీమ, లింగప్ప, ఖాదర్, రెడ్డి, మోషే పాల్గొన్నారు.

దేవరగట్టు హుండీ లెక్కింపు

హొళగుంద, మే 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి ఆలయాయ హుండీని లెక్కించినట్లు నిర్వాహకులు బుధవారం తెలిపారు. రెండు నెలల హుండీలు లెక్కించగా రూ.1.20లక్షలు, రెండు వెండి గుర్రాలు భక్తులు ఇచ్చారన్నారు. బోయ మల్లికార్జున, తిమప్ప, మాజీ ఎంపీటీసీ నర్సానాయక్, రాజశేఖర్ గౌడ్, డాక్య నాయక్ పాల్గొన్నారు

పేదల పెన్నిధి ఎన్టీఆర్

● ఆదోని, పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో ఎన్టీఆర్ జయంతి



ఆదోనిలో నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు

ఆదోని, మే 28(ఆంధ్రజ్యోతి): పేదల పెన్నిధి న్టీఆర్ అని టీడీపీ జిల్లా కార్యదర్శి భూపాల్ చౌదరి, యువ నాయకులు సిద్దార్థ నాయుడు, రంగస్వామి నాయుడు అన్నారు. పట్టణంలో కార్యకర్తలతో కలిసి ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన ఆశయాలను సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. వెంకన్న పేట కురువ మల్లికార్జున, రామస్వామి, రంగన్న, కౌన్సిలర్ పార్వతి, బాలస్వామి, శివ పాల్గొన్నారు.

ఆలూరు: ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని టీడీపీ నాయకుడు గిరిమల్లేష్ గౌడ్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో 102వ జయంతి నిర్వహించారు. నరసప్ప, కొమ్ము రామాంజనేయులు, మసాల జగన్, గుండన్న, నెట్టెప్ప, అట్టేకల్ గోపాల్, రామయ్య, గోవింద్, ఆంజనేయ, గోవింద్ పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ గోవింద్‌సింగ్, డీటీ విజయ్‌కుమార్, ఆర్ఐ బసవన్నగౌడ్, వీఆర్వోలు రవి, రామాంజనేయలు మహేంద్ర, నివాళి అర్పించారు.



ఆలూరులో నివాళి అర్పిస్తున్న నాయకులు



పత్తికొండ: రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ

పత్తికొండ: దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ పేదలపెన్నిధి అని టీడీపీ జిల్లాఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, లీగల్ సెల్ రాష్ట్రసభ్యుడు సురేష్‌కుమార్ అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పత్తికొండ బుధవారం మార్కెట్ యార్డ్‌వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం ప్రభుత్వఆసుపత్రిలో రోగులకు పండ్లు , బ్రెడ్డు పంపిణీ చేశారు. శారదా వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. నాయకులు ప్రమోద్ కుమార్ రెడ్డి, తిరుపాల్, రామానాయుడు, సోమ్లానాయక్, బీటీగోవిందు, చక్కాగోపాల్, దస్తగిరి రెడ్డి, సింగం శ్రీనివాసులు, మీరాహుసేన్, ఉచ్చీరప్ప పాల్గొన్నారు.



తుగ్గలి: అమీనాబాదులో ఎన్టీఆర్ జయంతి

తుగ్గలి: ఎన్టీఆర్ సేవలు మరువలేనివని సర్పంచ్ విజయలక్ష్మి, మధు బాబు అన్నారు. బుధవారం అమీనాబాదులో జయంతి నిర్వహిం చారు. వేమన్న చౌదరి, సతీష్ చౌదరి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మద్దికెర: మాజీ జడ్పీటీసీ సభ్యుడు జమేదార్ రాజన్న యాదవ్, తెలుగు యువత ఉపాధ్యక్షుడు చంద్రమోహన్ పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌పై ప్రజాభిప్రాయ సేకరణ



సబ్ కలెక్టర్‌కు సమస్యలు చెప్పుకుంటున్న గ్రామస్థులు

హొళగుంద , మే 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముద్దటామాగి గ్రామంలో ఇసుకు రీచ్ ఏర్పాటుకు సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించారు. వేదవతి నదిలో సర్వే నెం. 127లో 7,814 హెక్టార్ల విస్తీర్ణంలో 78,140 క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకాల కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. గ్రామస్థులు మాట్లాడుతూ తమ గ్రామం మీదుగా ఇసుక వాహనాలు వెళ్లేందుకు వీలులేదని, మార్లమాడికి మీదుగా వెళితే ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. గ్రామానికి వచ్చిన సబ్ కలెక్టర్‌కు నెల రోజులుగా తాగునీరు లేదని, పారిశుధ్య పనులు చేపట్టలేదని, పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని ఫిర్యాదు చేశారు. అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందన్నారు.

ఆంధ్రజ్యోతి విలేకరిపై కార్యదర్శి దౌర్జన్యం

వీడియో తీస్తున్న ఆంధ్రజ్యోతి విలేఖరిపై మార్లమాడికి పంచాయతీ కార్యదర్శి దౌర్జన్యానికి పాల్పడ్డారు. దుర్భషలాడుతూ వెళ్లిపొమ్మని, ఎస్సీ కేసు పెడతా అంటూ బెదిరించారు. గ్రామస్థులు కార్యదర్శిని అడ్డుకుని తామే పిలిపించామని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నిజాముద్దీన్, గనుల శాఖ డీడీ రవిచంద్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిషోర్ రెడ్డి ఉన్నారు.

సమష్టిగా పనిచేయండి

తుగ్గలి, మే 28 (ఆంధ్రజ్యోతి): ప్రజాప్రతినిధులు, అధికారులు, సమష్టిగా పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ రామాంజనమ్మ సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు నివేదికలను చదివి వినిపించారు. అనంతరం జడ్పీటీసీ పులికొండ నాయక్, మాజీ ఎంపీపీ ఎర్రనాగప్ప మాట్లాడతూ సమావేశం అధికారులు సమావేశం పూర్తయ్యే వరకు వెళ్లిపోకూడదన్నారు. ప్రతి అధికారి బాధ్యతగా పనిచేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఎంపీడీవో విశ్వమోహన్, వైస్ ఎంపీపీ మల్లికార్జున రెడ్డి, ఏఈలు వెంకటేశ్వర్లు, నరేష్, ఎంఈవో రమావెంకటేశ్ గౌడ్, ఏవో పవన్ కుమార్, పశువైద్యాధికారి ప్రణీత, కోఆప్షన్ మెంబర్ చాంద్‌బాషా, పంచాయతీ కార్యదర్శి నారాయణ స్వామి, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

హొళగుంద, మే 28(ఆంధ్రజ్యోతి): మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యులు న్యూటన్, బిందుమాధవి సూచించారు. బుధవారం పీహెచ్‌సీ వద్ద కిషోరబాలికలు, తల్లులతో సమావేశం ఏర్పాటు చేశారు. నెలసరి సమయంలో పరిశుభ్రతపై మే 28న అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, ఎమ్ఎల్‌హెచ్‌పీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ శివ రాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రీ సర్వే వేగవంతం చేయాలి: ఆర్డీవో

మద్దికెర, మే 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదేశాల మేరకు రీ సర్వేను వేగవంతం చేయాలని పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్ ఆదేశించారు. బధవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఒక్కో టీమ్ రోజుకు 40 ఎకరాల చొప్పున సర్వే చేయాలన్నారు. సర్వే చేసే సమయంలో రైతులకు సమాచారం ఇవ్వాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని బసినేపల్లి, మదనంతపురం, పెరవలి, హంపా, బురుజుల గ్రామాల్లో సర్వే పూర్తయిందని, మద్దికెర గ్రామ పరిధిలో ఉత్తరంలో చేస్తున్నారని, ఉత్తర భాగంలోని నెంచర్ల, మొలగవెల్లి గ్రామాల పొలాల్లో సర్వే చేసేముందుగ్రామ సేవకుల ద్వారా సమాచారం ఇవ్వాలని, రైతులు ఒప్పుకుంటేనే ఆన్‌లైన్ చేయాలన్నారు. రైతుల అభ్యంతరాలు పరిగణలోకి తీసుకుని సర్వే చేయాలని ఆదేశించారు. జూన్ 1 నుంచి చౌక దుకాణల ద్వారా పేదలకు నిత్యావసర వస్తువులు అందిస్తున్నామని, దుకాణాలు ఉదయం, సాయంత్రం తెరిచే విదంగా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. తహసీల్దార్ హుశేన్ సాహెబ్, ఆర్ఐ రామదాసు, సీనియర్ అసిస్టెంట్ రవి, వీఆర్వోలు రంగస్వామి, మల్లికార్జున, శ్రీరాములు, రషీద్, సువర్ణమ్మ, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో భరత్ నాయక్

చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడిగా ఓం ప్రకాష్



ఆదోని అగ్రికల్చర్, మే 28 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన మార్కెట్ యార్డ్ కమీషన్ ఏజెంట్ మేకల ఓం ప్రకాష్ ఎన్నికయ్యారు. కర్నూ లులో జరిగిన ఎన్నికల్లో గౌరవాధ్యక్షుడిగా టీజీ వెంకటేష్, అధ్యక్షుడిగా విజయ్‌కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మేకల ఓం ప్రకాష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనను కమీషన్ ఏజెంట్లు, స్నేహితులు అభినందించారు. తనకు అవకాశం కల్పించిన పారిశ్రామిక వేత్త టీజీ వెంకటేష్‌కు, సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపాలిటీ ఖాళీ స్థలాలను రక్షించండి

ఆదోని టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ ఖాళీ స్థలాలను రక్షించాలని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితికార్యదర్శి నూర్ అహ్మద్ డిమాండ్ చేశారు. బుధవారం మాట్లాడుతూ హౌసింగ్ బోర్డు కాలనీ కిడ్డీస్ స్కూల్ సమీపంలోని పురపాలక ఖాళీ స్థలాన్ని కొందరు సొంత పనుల కోసం వినియోగిస్తున్నారని, అధికారులు పట్టించుకోకుంటే స్థలం కబ్జా అయ్యే అవకాశం ఉందన్నారు. వెంటనే మున్సిపల్ స్థలాల్లో ప్రహరీ నిర్మించి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఆదోని రూరల్, మే 28 ఆంధ్రజ్యోతి): నివాసయోగ్యమైన స్థలాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ కార్యవర్గ సభ్యుడు అజయ్‌బాబు మండల కార్యదర్శులు సుదర్శన్, కల్లుబావి రాజు డిమాండ్ చేశారు. బుధవారం మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పట్టణాల్లో 2, గ్రామాల్లో 3 సెంట్ల చొప్పున కేటాయించాలని కోరారు.

పంట రుణాలను మంజూరు చేయాలి

● బ్యాంకర్లకు సూచించిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ఆదోని, మే 28(ఆంధ్రజ్యోతి): పంట రుణాలను మంజూరు చేయాలని రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ బ్యాంకర్లకు సూచించారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారు, బ్యాంకర్లతో సమీక్ష నిర్వహించారు. దరఖాస్తు చేసిన అర్హులైన రైతులకు ఆలస్యం చేయకుండా రుణాలు ఇవ్వాలని, రెవెన్యూ సమస్యలను తహసీల్దార్‌తో చర్చించి పరిష్కరించుకోవాలన్నారు. ఏవోలు బాల వర్ధిరాజు, ఖాద్రి, ఆదోని కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్ రాజేష్ రాజు మోహన్, డివిజన్‌లోని తహసీల్దార్లు పాల్గొన్నారు.

మహానాడులో ఆలూరు నాయకులు





కార్యకర్తలతో టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, వైకుంఠం శివప్రసాద్

ఆలూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): మహానాడులో ఆలూరు టీడీపీ నాయకులు సందడి చేశారు. నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు. బుధవారం మహానాడు ప్రాంగణంలో ఆలూరు ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి ముఖ్య నాయకులు, మంత్రులను, కార్యకర్తలకు పరిచయం చేశారు.

బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలి



బ్యాంకు అధికారికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

దేవనకొండ, మే 28 (ఆంధ్రజ్యోతి): పంటల బీమా ప్రీమియాన్ని రైతులే చెల్లించాలని సీపీఎం నాయకుడు వీరేశఖర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వద్ద ధర్నా నిర్వహించారు. ఎకరా పత్తికి రూ.2 వేలు, వేరుశనగకు రూ.600ల చొప్పున రైతులు చెల్లించాల నడంతో రైతులు ఆందోళన చెందుతున్నార న్నారు. గత ప్రభుత్వాల మాదిరిగానే టీడీపీ పభుత్వం కూడా బీమా చెల్లించాలని కోరారు. అనంతరం బ్యాంకు అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూసుప్‌బాషా, ఆశోక్, రంగన్న, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

క్యాంటీన్ ఏర్పాటుకు తీర్మానం

పత్తికొండ టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ స్థలంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు తీర్మానాన్ని ఆమోదిం చినట్లు ఈవో నరసింహులు పేర్కొన్నారు. బుధవారం సర్పంచ్ కొమ్ముదీపిక అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. హాజరయ్యారు. పట్టణంలో తాగునీటి సమస్య, శానిటేషన్, వీదిలైట్లు తదితర సమస్యలపై సభ్యులు సమావేశం దృష్టికి తెచ్చారు. ఈవో స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని హామీ ఇచ్చారు. గౌరవ సలహాదారులు నాగరత్నమ్మ, సభ్యులు సురేంద్ర కుమార్, లింగన్న, రామాంజనే యులు, బండారు నరసింహులు పాల్గొన్నారు.

కార్డుదారులకు రేషన్ ఇవ్వాలి

హాలహర్వి, మే28 (ఆంధ్రజ్యోతి): జూన్ నుంచి దుకాణాల్లో డీలర్లు కార్డుదారులకు సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలని తహసీల్దార్ లక్ష్మి ఆదేశించారు. బుధవారం ఆమె డీలర్లతో సమావేశం నిర్వహించారు. తూకాల్లో మోసాలు ఉండకూడదని, ప్రతి కార్డుకు తప్పనిసరిగా బియ్యం అందించాలన్నారు. డీలర్లపై ఫిర్యాదులు వస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మాజీ మంత్రి కేఈ ప్రభాకర్‌తో వెల్దుర్తి నాయకులు

మహానాడులో నాయకులు

వెల్దుర్తి, మే 28(ఆంధ్రజ్యోతి): మహానాడులో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. సుబ్బ రాయుడు, కన్వీనర్ బలరాంగౌడ్, రామకృష్ణాచారి, రామకృష్ణ, సుధాకర్ గౌడ్ మాజీ మంత్రి కేఈ ప్రభాకర్‌ను కలిసి ముచ్చటించారు. అలాగే మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్‌గౌడ్ జయరా ముడు, ఆనంద్ రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసినట్లు పేర్కొన్నారు.

వానాకాలంలో జాగ్రత్త!



ఆలూరులో కురుస్తున్న వర్షం

● డెంగీ, మలేరియా ప్రబలే ప్రమాదం
● దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలి
● జ్వరం, కళ్లు తిరిగితే నిర్లక్ష్యం చేయవద్దంటున్న వైద్యులు

ఆలూరు, మే28(ఆంధ్రజ్యోతి): రుతుపవనాల రాకతో వర్షాలు ప్రారంభమయ్యాయి. వేడిగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. చల్లబడి గాలులు వీస్తున్నాయి. ఈ వాతావరణ మార్పులతో చిన్నారులు, వృద్ధులు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండటంతో రోగాల బారిన పడే ప్రమాదం ఉంది. దీన్ని నివారించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.

సీజనల్ వ్యాధులు

వాతావరణంలో మార్పుల వల్ల ఆస్తమా, ఎలర్జీ, గొంతునొప్పి, తుమ్ములు రావడం, న్యూమో నియా, బ్రాంకైటీస్, ముక్కు కారడం వంటి సమస్యలు వస్తాయి. నీరు నిలిచిన ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా ప్రబలే అవకాశం ఉంది. వాంతులు, విరేచనాలు, టైఫాయిడ్ లక్షణాలు కనిపిస్తాయి. మైగ్రేన్ ఉన్న వారికి మరింత ఇబ్బందిగా ఉంటుంది.

వైద్యుల సూచనలు

- రోగ నిరోధక శక్తిని పెంచేందుకు విటమిన్ సీ అధికంగా ఉన్న నిమ్మ, నారింజ, బత్తాయి పళ్ల రసాలు, ఆకుకూరలు తీసుకోవాలి.
- వెలుతురు బాగా వచ్చేలా చూసుకోవాలి. దీంతో గాలి నుంచి వచ్చే ఇన్‌ఫెక్షన్లను నివారించవచ్చు.
- వెచ్చటి దుస్తులు ధరించాలి. వృద్ధులు బయట తిరగకూడదు. రక్తపోటు, మధుమేహ వ్యాధిగ్రస్తులు పరీక్షించుకుంటూ ఉండాలి.
- నూనె పదార్థాలు తక్కువగా తీసుకోవాలి. తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవాలి. నీరు ఎక్కువగా తాగాలి
- బయటకు వెళ్లే సమయంలో తప్పక మాస్క్ ధరించాలి.
- చేతులు కడుక్కున్నాకే భోజనం చేయాలి.



ఇబ్బందిగా ఉంటే వైద్యులను సంప్రదించాలి

జ్వరం, కళ్లు తిరగడం లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయవద్దు. సొంత వైద్యం మాని, వైద్యులను సంప్రదించి వైద్యసేవలు పొందాలి. వైద్యులు సూచించిన మందులను మాత్రమే వాడాలి. సామాజిక మాధ్యమాల్లో చూసిన వాటిని అనుసరించద్దు, అందరి శరీరతత్వాలు ఒకేలా ఉండవు. - డా. వహీద్, వైద్యాధికారి, ఆలూరు

సీఎంను కలిసిన వైకుంఠం జ్యోతి



చంద్రబాబుతో నాయకురాలు జ్యోతి

ఆలూరు, మే28(ఆంధ్రజ్యోతి): టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన సీఎం చంద్రబాబును ఆలూరు టీడీపీ మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి కలిశారు. బుధవారం రాత్రి మహానాడులో నియోజకవర్గం తరఫున అభినందనలు తెలిపారు. పార్టీని బలోపేతం చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని ఆమె తెలిపారు.

యోగాతో ఆరోగ్యం

ఆదోని రూరల్, మే 28 ఆంధ్రజ్యోతి): యోగాతో ఆరోగ్యం వస్తుందని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, జనార్ధన్ అన్నారు. బుధవారం మండల, గ్రామ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులకు మాస్టర్ల ద్వారా శిక్షణ ఇచ్చారు.

వెండి రథంపై ప్రహ్లాదరాయలు


వెండి రథంపై ఊరేగుతున్న ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, మే 28(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్రస్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు వెండి రథంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. బుధవారం అర్చకులు బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బృందావనాన్ని బంగారు, వెండి, పట్టువస్త్రాలు, ప్రత్యేక పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. స్వామివారి పాదపూజ అనంతరం వెండి రథాన్ని అలంకరించి స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఊంజల సేవ నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

విద్యుత్ సమస్యలుంటే సమాచారం ఇవ్వండి

ఎమ్మిగనూరు, మే 28(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం వర్షాకాలంలో పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు ఏర్పడితే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని విద్యుత్ శాఖ డీఈ నాగేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ శిల్పా ఎస్టేట్‌తో పాటు ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సమస్య ఏర్పడితే మంత్రాలయం రోడ్డులోని సబ్‌స్టేషన్ నం 7382605638కు, కర్నూలు బైపాస్‌రోడ్డు, శక్తి నర్సింగ్ హోం, ఎద్దుల మార్కెట్ వైపు సమస్య ఉంటే 7382605639కు, శివన్న నగర్, ఎన్టీఆర్ కాలనీ, శాంతినగర్, సోగనూరు రోడ్డు ఎస్సీకాలనీ, ముగతిపేట, లక్ష్మీపేట తదితర ప్రాంతాల్లో విద్యుత్ సమస్య ఏర్పడితే 8712625715కు సమాచారం ఇవ్వాలన్నారు. అంతేగాక అత్యవసర పరిస్థితులు ఉంటే ఏఈ 9440813385కు, ఏడీఈ 9440813340కు, డీఈ 8331035654కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

పెద్దకడబూరు , మే 28(ఆంధ్రజ్యోతి): క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి సుస్మిత అన్నారు. బుధవారం క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను అందజేశారు. ఆరు నెలల కాలంలో సక్రమంగా మందులు వాడితే క్షయ వ్యాధి తగ్గుముఖం పడుతుందన్నారు. ప్రధాన మంత్రి టీబీముక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు రోడ్డు నిర్మించాలి

మంత్రాలయం, మే 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెట్నహళ్లి గ్రామంలో శ్మశాన వాటికకు రోడ్డు నిర్మించాలని జైభీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కిం జానయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 19న కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, ఈ నెలాఖరులోపు పరిష్కారం కాకపోతే కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేస్తామన్నారు. రిలే నిరాహారదీక్షలు చేపట్టేందుకు జూన్ 5న షెడ్యూల్ ప్రకటిస్తామని తెలిపారు. శ్మశానవాటికకు దారిలేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా రోడ్డు వేయకపోతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

పేదల అభ్యున్నతి కోసమే ఆర్డీటీ సేవలు


రాంపురంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ప్రదీప్‌రెడ్డితో ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ సరస్వతి, కృష్ణయ్య

మంత్రాలయం, మే 28(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేదల అభ్యున్నతి కోసమే ఆర్డీటీ సేవలు అందిస్తోందని, తమవంతుగా పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు. బుధవారం ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ సరస్వతి, ఆర్డీటీ ఏరియా టీం లీడర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో రాంపురం, బసాపురం, కోసిగి, కౌతాళం మండలాల నుంచి మహిళలు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి, మురళీ రెడ్డిని సన్మానించారు. ఆర్డీటీ ద్వారా అందుతున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, సంక్షేమం, వైద్యం, భూముల అభివృద్ధి, కుట్టుశిక్షణ, గృహనిర్మాణాలు చేపట్టడం అభినందనీయమ న్నారు. కార్యక్రమంలో బెట్టన్న గౌడు, రంగారెడ్డి, కామనదొడ్డి సర్పంచ్ నరసింహులు, జయసింహ, మంత్రాలయం సీఈవో నరసింహులు, నాగేంద్ర, వీరస్వామి, వీరేష్, ఆర్డీటీ లీడర్లు భాస్కర్, ఆదాము, పురుషోత్తం, చిన్న, యోహాను, థామస్, రాజేశ్వరి, సుమిత్రమ్మ పాల్గొన్నారు.

భిక్షాటన చేస్తూ నిరసన

● 22వ రోజుకు చేరిన మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె


భిక్షాటన చేస్తూ నిరసన తెలుపుతున్న కార్మికులు

ఎమ్మిగనూరు టౌన్, మే 28(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు వేతనాలు, న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు బుధవారం 22వ రోజు సమ్మె చేపట్టారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి సోమప్ప సర్కిల్‌లో కార్మికులందరూ వినూత్నంగా భిక్షాటన చేస్తూ తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట కూర్చొని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు నారాయణ, కార్యదర్శి శివరామకృష్ణ మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే దిగి వచ్చి తమ డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజేంద్ర, నరసప్ప, విజయ్ కుమార్, శ్రీరాములు, పంపాపతి, సాయి, విజయ్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

కోసిగి, మే 28(ఆంధ్రజ్యోతి): టీడీపీ పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత నందమూరి తారక రామారావు 102వ జయంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం కోసిగిలోని నాగన్న కట్ట సమీపంలో టీడీపీ నాయకులు డీలర్ నర్సన్న ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మారెప్ప, తిమ్మప్ప, బస్సయ్య పాల్గొన్నారు.

మంత్రాలయం: మంత్రాలయం మండలంలోని మాధవరం గ్రామంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి నివాసంలో ఆయన సోదరుడు, మాజీ సర్పంచ్ రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగుజాతిని ఉన్నతస్థాయికి తీర్చిదిద్దిన మహనీయుడని కొనియాడారు. నాయకులు ఆలాంబాషా, కేశన్న, రాగప్ప, జారికి ఉరుకుంద, ఈరన్న, రామన్న, నరసింహారెడ్డి, సుందరం పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

ఎమ్మిగనూరు: నందమూరి తారకరామారావుకు భారతరత్న ఇవ్వాలని ఎమ్మిగనూరు నందమూరి ఫ్యాన్స్ తెలుగురాముడు, టీస్టాల్ చంద్ర, రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పట్టణంలోని సోమేశ్వర సర్కిల్ నందమూరి ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి, ఫొటోలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరులో త్వరలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం, మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి విగ్రహాలు ఏర్పాటు చేయనున్నారన్నారు. కార్యక్రమంలో ఫ్యాన్స్ వీరేష్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల: మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు రమేష్ నాయుడు, నూరహ్మద్, ఎస్ఎన్ మాబువలి, టయోటా హుసేన్, కడపల వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

కౌతాళం: మండల కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు కాశీవిశ్వనాథ్ మంజునాథ, రాజబాబు, అమోగ్, గోపాల్, రేవన్న పాల్గొన్నారు.


కోసిగిలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు


మంత్రాలయం మండలం మాధవరంలో..


కౌతాళంలో..


గోనెగండ్లలో..


ఎమ్మిగనూరులో..

పట్టుబడిన మద్యం ధ్వంసం


మంత్రాలయంలో కర్ణాటక మద్యాన్ని ధ్వంసం చేసేందుకు సిద్ధంగా ఉంచిన ఎక్సైజ్, పోలీసు అధికారులు

మంత్రాలయం, మే 28(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం పోలీసు స్టేషన్ పరిధిలో పట్టుబడిన కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను కర్నూలు ఎక్సైజ్‌శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రామకృష్ణ రెడ్డి, మంత్రాలయం సీఐ రామాంజులు ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. బుధవారం సాయంత్రం గ్రామ శివారులో నాగలదిన్నె రోడ్‌లో 3606 మద్యం ప్యాకెట్లను ట్రాక్టర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. ఎక్సైజ్‌శాఖ సిబ్బంది మాట్లాడుతూ ఇది 325 లీటర్లు ఉంటుందని, దీని విలువ రూ.1,44,240 ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్‌వో భీమన్న గౌడు, తలారి నరసప్ప, హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, రమణ, విజయ్‌కుమార్, సోమశేఖర్ పాల్గొన్నారు.

కోసిగి: స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో పట్టుబడిన కర్ణాటక మద్యంను ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ధ్వంసం చేశారు. 31 కేసుల్లోని సుమారు 320 లీటర్ల అక్రమ మద్యంను ధ్వంసం చేశామని, వీటి విలువ సుమారు రూ.1,45,200 ఉంటుందని ఎక్సైజ్ సీఐ భార్గవ్ రెడ్డి తెలిపారు. ఎస్‌ఐలు కార్తీక్ సాగర్, నాగేంద్ర, హెడ్ కానిస్టేబుల్ కిషోర్ కుమార్, మునిరంగడు, భరత్, రవి ఉన్నారు.

వాహనాల వేలం


వేలం నిర్వహిస్తున్న ఎక్సైజ్ శాఖాధికారులు

కోసిగి, మే 28 (ఆంధ్రజ్యోతి): కోసిగి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు బుధవారం కోసిగి ఎక్సైజ్ స్టేషన్‌లో సూపరింటెండెంట్ డి.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు. 45 వాహనాలు వేలం వేయగా పాటదారులు దక్కించుకున్నారు. ప్రభుత్వానికి రూ.4,19,490 ఆదాయం చేకూరిందని ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రామకృష్ణ తెలిపారు. ఎక్సైజ్ సీఐ భార్గవ్‌రెడ్డి, ఎస్‌ఐలు కార్తీక్ సాగర్, నాగేంద్ర, కిషోర్ కుమార్, కానిస్టేబుల్స్ మునిరంగడు, భరత్, రవి పాల్గొన్నారు.

మహానాడులో ఎమ్మిగనూరు నాయకుల సందడి


మహానాడులో ఎమ్మిగనూరు టీడీపీ నాయకులు

ఎమ్మిగనూరు, మే 28(ఆంధ్రజ్యోతి): కడప గడపలో జరుగుతున్న మహానాడు పండుగలో ఎమ్మిగనూరు నియోజకవర్గం లోని తెలుగు తమ్ముళ్లు సందడి చేస్తున్నారు. ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల మండలాలకు చెందిన వేలాది మంది నాయకులు కార్యకర్తలు మహానాడుకు తరలివెళ్లారు. అక్కడ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఏర్పాటు చేయించిన విడిదిలో సేదతీరుతూ మహానాడు సమావేశాల్లో పాల్గొంటూ సందడి చేస్తున్నారు. ప్రముఖులు, సీఎం కటౌట్‌ల దగ్గర సెల్ఫీలను తీసుకుంటున్నారు.

మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు


జెండా ఊపి వాహనాలు పంపుతున్న టీడీపీ నాయకుడు రామకృష్ణారెడ్డి

కోసిగి, మే 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కోసిగి నుంచి బుధవారం కడపలో జరుగుతున్న మహానాడుకు మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు వాహనాలు, బస్సుల్లో భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మంత్రాలయం టీడీపీ యువ నాయకులు ఎస్.రామకృష్ణారెడ్డి టీడీపీ జెండా ఊపి వాహనాలను సాగనంపారు.

ముగిసిన కౌన్సెలింగ్


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ గీర్వాని

ఎమ్మిగనూరు రూరల్, మే 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని బనవాసి గురుకుల బాలికల కళాశాలలో మొదటి ఫేజ్ కౌన్సెలింగ్ పూర్తైనట్లు ప్రిన్సిపాల్ గీర్వాని తెలిపారు. మూడు రోజుల నుంచి ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ గ్రూపులకు సంబంధించి కౌన్సెలింగ్ నిర్వహించారు. కళాశాలలో మొత్త 130 సీట్లు ఉన్నాయన్నారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థినులకు అన్ని వసతులు కల్పించామన్నారు.

విద్యార్థుల ఎంపిక


ఎంపికైన విద్యార్థులు అఫ్రీన్, మహేష్

కోసిగి, మే 28 (ఆంధ్రజ్యోతి): ఏపీఆర్‌జేసీకి దుద్ది గ్రామానికి చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రాముడు బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ దుద్ది జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు అఫ్రీన్, మహేష్‌లు కొడిగేనిహల్లి, వాయల్‌పాడు కళాశాలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు.

యోగా జీవితంలో భాగం కావాలి


గోనెగండ్లలో ధ్యానం చేస్తున్న ఎంపీడీవో, సిబ్బంది


కోసిగి బాలుర ఉన్నత పాఠశాలలో ..

కోసిగి, మే 28 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరి జీవితాల్లో యోగా ఒక భాగం కావాలని యోగా మాస్టర్ ట్రైనర్స్ రాజారాం, రామచంద్ర, సుమ, కోడి ఈరన్న వీరేష్ అన్నారు. బుధవారం కోసిగి బాలుర ఉన్నత పాఠశాలలో, సచివాలయ ఆయా శాఖల ఉద్యోగులకు యోగా శిక్షణ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆయా సచివాలయాల పరిధిలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి సచివాలయ ఉద్యోగులు యోగా శిక్షణ ఇస్తారన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ హరూన్ రషీద్, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఖలీల్ అహ్మద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

గోనెగండ్ల: ధ్యానం, యోగాతోనే ఆరోగ్యంగా ఉంటామని ఎంపీడీవో మణిమంజరి, ఈవోఆర్డీ అనంతశయన అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగులు, అధికారులు యోగా చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మణిమంజరి మాట్లాడుతూ యోగా, ధ్యానం ద్వారా కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో పలు గ్రామాల కార్యద ర్శులు, వెలుగు సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి

● ఆపరేషన్ కగార్ పేరుతో సాగిస్తున్న నరమేధాన్ని ఆపాలి
● వామపక్ష, ప్రజాసంఘాలు డిమాండ్


మాట్లాడుతున్న నాయకులు

ఎమ్మిగనూరు, మే 28(ఆంధ్రజ్యోతి): మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు మరో 28మంది హత్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని వామపక్ష, ప్రజాసంఘాల, మానవ, పౌరహక్కుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు 500మంది మావోయిస్టులను కేంద్ర బలగాలు పొట్టన పెట్టుకున్నాయన్నారు. మావోయిస్టు పార్టీ శాంతి చర్చలకు ముందుకు వచ్చినా కేంద్రప్రభుత్వం ఏకపక్షంగా నరమేధాన్ని కొనసాగించడం సరికాదన్నారు. ఆపరేషన్ కగార్‌ను బేషరతుగా విరమించుకోవాలన్నారు. సమావేశంలో ఆయా సంఘాల నాయకులు వెంకటేశ్వర్లు, దేవేంద్రబాబు, పంపన్నగౌడ్, రాముడు,రాజు, ఏసేపు, మాల నరసపన్న, బతకన్న, రంగన్న, భాస్కర్ యాదవ్, తిమ్మగురుడు, విజేంద్ర, జబ్బార్, మాలిక్, ప్రసాద్ పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లోనే సరుకులు

తహసీల్దార్ శ్రీనివాసులు

నందవరం, మే 28(ఆంధ్రజ్యోతి): జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల్లోనే నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తామని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎండీయూ వాహనాలు రద్దు చేసిందన్నారు. ఇక నుంచి లబ్ధిదారులు రేషన్ దుకాణాల్లోనే సరుకులు తీసుకోవాలని అన్నారు. వచ్చే నెల నుంచి ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి, 8 గంటల వరకు పంపిణీ చేస్తారన్నారు. ప్రతి కార్డుదా రుడికి తప్పని సరిగా రేషన్ అందజేయాలని డీలర్లకు ఆదేశించారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు

సమస్యలు పరిష్కరించాలి


మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న వైసీపీ నాయకులు

ఎమ్మిగనూరు టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మున్సిపల్ పార్కులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం వైసీపీ ఆధ్వర్యంలో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ రఘుకు, కమిషనర్ గంగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వైసీపీ పట్టణ ఉపాధ్యక్షుడు కోటకొండ నరసింహులు, రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ మాచాని సోమప్ప మునిసిపల్ పార్కులోని వ్యాయామ పరికరాలు ధ్వంసమైనట్లు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ మూడు నెలల్లో పార్క్‌కు అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్, నాయకులు పాల శ్రీనివాసరెడ్డి, రాజు పాల్గొన్నారు.